# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

అశ్వారావుపేట టౌన్, అశ్వారావుపేట రూరల్, పినపాక, దుమ్ముగూడెం, మణుగూరు టౌన్, పాల్వంచ రూరల్

నోట్ : అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



సూర్య నేటి దినపత్రిక www.suryaa.com 18వ వసంతంలోకి...




గురువారం 6, మార్చి 2025 | 8 పేజీలు





- తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనలు పాటించేనా.??
- జిల్లాల వారీగా సమీక్షలు జరుపుతున్న మీనాక్షి
- ఇల్లందులో పార్టీ కష్టకాలమందు జెండా పట్టి పోరాడిన నాయకులలకు పదవులు ఇవ్వాలి

# కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు పదవులు దక్కేనా..?




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి ఏడాది దాటినప్పటికీ జిల్లా, నియోజకవర్గాల్లో పార్టీకొత్త కమిటీలను వేయకపోవడంతో కార్యకర్తలు విస్మయానికి గురి అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ ను పార్టీఅధిష్టానం నియమించడంతో ఆమె హైదరాబాద్ లో మకాం వేసి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధికార పార్టీ ఆగడాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ జండా పట్టి పోరాడిన వారి పేర్లను సేకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా ఎన్నికలకు ముందు పార్టీలో చేరి టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేసిన వారి పేర్లు పంపించాల్సిందిగా జిల్లా బాధ్యులను సూచించినట్లు తెలిసింది.

వివరాలు 2లో..

## కలెక్టరేట్లో దివ్యాంగుల అర్జీదారులకు ఉచిత భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం సూర్య బ్యూరో : బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించి, దివ్యాంగులకు బోజనం వడ్డించారు.






2లో

## డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు





కల్లూరు మార్చి5(సూర్య న్యూస్) : కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి, మూడు,ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల, కల్లూరు విద్యార్థిని విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో ఓ గ్రేడ్ సాధిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు పొందుతూ విజయ ఢంకా మ్రోగించారని తెలియజేస్తూ డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్‌లో 2లో

## వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవం సందర్భంగా జమలాపురంలో ప్రత్యేక హెూమములు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:- వకుళామాత స్టేడియం (శ్రీవారి కళ్యాణ మండపం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఏర్పాటుచేసిన యాగశాల



యందు దాత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతుల ఆధ్వర్యంలో హెూమములు ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన వేద పండితులు జూనూతల త్రివేది శర్మ బ్రహ్మాత్వంలో అర్చకులు ఘనంగా యాగశాల యందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రాతక్కాల పూజలు ఆవాహన వాస్తు పురుష క్షేత్రపాలక యోగిని సర్వతో భద్ర అలివేలు మంగ పద్మావతి స్వామివారి ఉత్సవ మూర్తులకు అర్చనలు వైభవపేతంగా నిర్వహించారు. 2వ పేజీలో...

## శ్రీరామ నవమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఈనెల 6 తేదీ జిల్లా అధికారుల సమీక్షా సమావేశం




2లో



## ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రారంభం..

- మధిరలో మొత్తం నాలుగు సెంటర్లులలో పరీక్షల నిర్వహణ
- ఎగ్జామ్ ప్రారంభమైన 5 నిమిషాల వరకు 'కేంద్రం'లోకి అనుమతి
- అర్థగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

2లో

సూర్య www.suryaa.com



# ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి






**మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తోంది**

**మహిళలకు మోసపూరిత హామీలతో అందలమెక్కిన కాంగ్రెస్**

**మహిళా దినోత్సవం నాటికీ హామీలపై ప్రకటన చేయాలి**

**కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ నాయకురాలు కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేసారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తోందని, పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోన్నదని విమర్శించారు. మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలమెక్కిందని, మహిళా దినోత్సవం నాటికీ మహిళలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంతో పాటు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'పోస్టు కార్డు ఉద్యమాన్ని' ప్రారంభించారని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సోనియా గాంధీకి పంపించనున్నారని , ఇదే రీతిలో భద్రాద్రి కొత్తగూడెంలోని మహిళా లోకాన్ని ఏకం చేసి సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపిస్తామని హెచ్చరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు నేడు అమలు చేస్తున్న పథకాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాలని, మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా శక్తిని ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, సరేందర్, ఖాజాభక్ష్, షరీఫ్, లావుడ్యా సత్యనారాయణ, జి.శ్రీనివాస్, షమ్మీ, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, మద్దెల సుధీర్, మధు, సురేందర్, శ్రీను, రాజారాణి, భారతి, రాజమ్మ, రాణి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు పదవులు దక్కేనా..?

మొదటి పేజీ తరువాయి

అయితే మీనాక్షి నటరాజన్ సూచనలు పార్టీని మరింత బలోపేతంగా చేసే విధంగా ఉన్నాయని, తొలి నుండి జెండా పట్టి పోరాడిన కార్యకర్తలకు నిజమైన న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ ఎన్నికలకు ముందు పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు మీనాక్షి సూచనలు కొంత ఊరటను కలిగిస్తున్నాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.

**ఆశావాహులకు నామినేటెడ్ పదవులు దక్కేనా....?**

**దొడ్డి దారిన పదవులను పొందే వారితోనే డేంజర్ అంటున్న పరిశీలకులు**

ఇదిలా ఉండగా గత శాసనసభ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులు దక్కుతాయా లేదా అన్న అనుమానం ప్రతి ఒక్కరిని కలవరపెడుతున్నది. ఆశావాహులైన కొందరు వారు నమ్ముకున్న నాయకుల దగ్గరకు వెళ్లి పైరవీలు చేస్తున్న మాట వాస్తవం అయినప్పటికీ, నాయకులు తమకు ఇచ్చిన మాటను నిలబెట్టు ఉంటారని నమ్ముతున్నారు. నియోజకవర్గాల వారీగా కొన్ని నామినేటెడ్ పోస్టులను ఇవ్వడానికి పార్టీ అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపధ్యంలో ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఆశావాహుల కలలు పండుతాయో లేదో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నామినేటెడ్ పదవుల కోసం తాము నమ్ముకున్న నాయకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కొంతమంది ఆశావాహులు ప్రయత్నాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయో చూడాల్సి ఉంది. నామినేటెడ్ పదవుల లిస్టును ప్రకటించడానికి అధిష్ఠానం సిద్ధం చేయడంతో ఎన్నికల కోడ్ వచ్చి వాయిదా పడిందని కొందరు రాశావాహులు అంటున్నారు. ఇలా ఎన్నికల కోడ్ లతోనే కాలం గడిచి పోతుందా అన్న అనుమానం కూడా వారిలో కలుగుతుంది. ఇదిలా ఉండగా అర్థ బలం కలిగిన కొందరు కార్యకర్తలు దొడ్డిదారిన నామినేటెడ్ పదవులను తెచ్చుకునే అవకాశాలు కూడా మెండుగానే ఉన్నాయని, కాబట్టి అధిష్ఠానం ఈ విషయాన్ని గుర్తించి పార్టీ జెండా మోసిన నిజమైన కార్యకర్తలకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలోని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు నామినేటెడ్ పదవులను పొంది పార్టీ కి వన్నె తేవాలని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఎన్నికల్లో జండా పట్టి పోరాడిన కార్యకర్తలకు న్యాయం జరిగినా ?**

శాసనసభ ఎన్నికలకు ముందు ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తుక్కుగూడ కాంగ్రెస్ గర్జన సభను, వరంగల్ రైతు భరోసా సభను, మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన పాదయాత్రను, అదేవిధంగా ఆనాటి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బస్సు యాత్ర సభలను విజయవంతం చేయడానికి తమ సొంత డబ్బులతో ఐదు మండలాల నుండి కార్యకర్తలను తీసుకువెళ్లామని ఆశావాహులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీలు, రైతు డెకరేషన్ లను కరపత్రం ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో తిరిగి ప్రచారం చేశామని , చివరలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సూచనలను గౌరవిస్తూ పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశామని అంటున్నారు. ఇదిలా ఉండగా ఆనాడు ఇల్లందు శాసనసభ కు పోటీ చేసే అభ్యర్థి పేరును ఖరారు చేసిన వెంటనే కొందరు ఆశావాహులు ఇతర పార్టీలోకి వెళ్లి ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయగా, మరికొందరు పార్టీ ఆదేశాలకు కట్టుబడి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తామని ఆనాడు అధిష్టాన వర్గం మాట ఇచ్చినప్పటికీ ఈనాటి వరకు కూడా ఎలాంటి పదవులను ఇవ్వలేదని, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న నామినేటెడ్ పదవుల్లో తమకు న్యాయం చేయాలని ఆశావాహులు వేడుకుంటున్నారు.

# వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవం సందర్భంగా జమలాపురంలో ప్రత్యేక హోమములు

అనంతరం ఉత్సవ మూర్తులకు స్నాపన కార్యక్రమం మధ్యానిక కాల అర్చనలు ఘనంగా నిర్వహించారు. నీరాజనం మంత్ర పుష్ప తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 లకు జలాధి వాసం అనగా ఉత్సవ మూర్తులకు నీటితో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.వకుళామాత స్టేడియం నిర్మాణ దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు,నిర్మల కుమారి దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో యజ్ఞశాల యందు పూజలు నిర్వహిస్తూ ఇలాంటి కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ కూడా పాల్గొనాలని వారి స్వహస్తాలతో ఉత్సవమూర్తులకు శ్రీ అలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి జలాభిషేకం గ్రామస్తులందరూ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గ్రామస్తులు వందలాదిగా పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బీఎస్సీ (బీ జెడ్ సి) గ్రూప్ లో జి. నవ్య 9.01 యూనివర్సిటీ ర్యాంక్, ఎం. గౌతమి 8.85, బిఎస్సీ (యంపిసిఎస్) గ్రూప్ లో ఆర్. ఉమారాణి 8.67, బీకాం( సి ఎ) గ్రూప్‌లో ఎస్కె.రఫీ పాషా 7.61, పి. శివశంకర్ 7.35 , బి ఏ (హెచ్ ఈ పి )గ్రూప్ లో ఎండి అఫ్రా 8.51 యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ కల్లూరు సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు , ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామల ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. నాగేశ్వరరావు మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రారంభం





**మధిర సూర్య మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అధికారులు పరీక్ష నిర్వహించారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులు ఐదు నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నా.. పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. అయితే, విద్యార్థులు అర్ధగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. మధిర మండల వ్యాప్తంగా మొత్తం 4 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కేంద్రాల్లోని సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అక్కడ పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 228 కి గాను 221 మంది హాజరు కాగా 7 మంది గైర్హాజరయ్యారు.శ్రీనిధి జూనియర్ కళాశాలలో213 కి గాను 205 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారు మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 256 మందికి గాను 235 హాజరుకాగా 21 గైర్హాజర్, సుశీల జూనియర్ కళాశాలలో 268 కి గాను 264 మంది హాజరు కాగా 4 మంది గైర్హాజరయ్యారు. మొత్తం విద్యార్థులు 956 గాను 916 మంది పరీక్షలకు హాజరు కాగా 40మంది విద్యార్థులు పరీక్షలకు కైరాజరైనట్లు అధికారులు తెలిపారు.గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభంకానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 5 నుంచి 22వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించారు.

# కలెక్టరేట్లో దివ్యాంగుల అర్జీదారులకు ఉచిత భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



మొదటి పేజీ తరువాయి

ఖమ్మం కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు. 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

# శ్రీరామ నవమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

భద్రాచలం ఐటీడీఏ, సూర్య(మేజర్ న్యూస్) – ఏప్రిల్ 6, 7 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఈనెల 6 తేదీ ఉదయం 11గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర సమాచారముతో సంబంధిత జిల్లా అధికారులు ఈ సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో పెట్రోల్ పోసి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి





సీసీటివి ఫుటేజీల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**భద్రాచలం సూర్య (మేజర్‌న్యూస్)**– భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గుర్తుతెలియని ఓ వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు అంటించిన సంఘటన ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే.. భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్ సూపరెండెంట్ ఛాంబర్ డోరు వద్ద పెట్రోల్ పోచి నిప్పంటించి దారుణానికి పాల్పడ్డాడు. రాత్రి 11 గంటల సమయంలో సంఘటన చోటు చేసుకున్నట్లు హస్పటల్ వర్గాలు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ రామకృష్ణను టార్గెట్ చేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్‌అధికారుల ఫిర్యాదు మేరకు పోలీస్ శాఖ వారు సంఘటనస్థలాన్ని, సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కలెక్టర్, పీవో అందించిన ప్రోత్సహం మరువలేనిది

### మారుతి నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎల్ కాంతారావు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** – ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ఎ, వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో 5వ బ్యాచ్‌గా 210 మందికి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బుధవారము నిర్వహించిన ఉచిత నేత్ర శాస్త్ర చికిత్స శిబిరం కార్యక్రమంలో ముందుగా డా.ఎస్.ఎల్.కాంతారావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్ సహకారంతో ఈ కార్యక్రమమును నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశామని వారికి ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిలాల్లోని కూనవరం, చింతూరు, విఆరురం, ఎటపాక, ఇల్లందు, కరకగూడెం, గుండాల, పినపాక, బూర్గంపహాడ్, అశ్వాపురం, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాలకు చెందిన పేద ప్రజలు, వృద్ధులు పాల్గొని కంటి ఆపరేషన్లు చేయించుకుని కంటి చూపు పొందినారని, ఇదంతా జిల్లా కలెక్టర్ సహకారంతోనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. 2024 నవంబర్ 06,నుండి నేటి వరకు 100 రోజుల కార్యక్రమంలో మొత్తం 1920 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1076 మందిని కేటరాక్ట్ (కంటి ఆపరేషన్)ల కొరకు ఎంపిక చేసి ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్లో ఆపరేషన్లు నిర్వహించేందుకు తరలించి, 26 బ్యాచ్లుగా దశల వారీగా కంటి. ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు 1400 మందిని కళ్ళజోళ్ల పంపిణీకి ఎంపిక చేయగా, 1200 మందికి కంటి. అద్దాలు ఉచితంగా అందజేశామని తెలిపారు. 200 మందికి త్వరలోనే కళ్ళ అద్దాలు అందజేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పుట్టుకతో వచ్చే రక్తహీనత, సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉందని, వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్. కాంతారావు, వై. సూర్యనారాయణ, తిప్పన సిద్ధులు, చారుగుళ్ల శ్రీనివాస్, వి. కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, సిహెచ్ రామలింగేశ్వరరావు, పల్లంటి దేశప్ప, డా. స్వామి, జి.సంజీవరావు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాచర్ల చంద్రమౌళికి ఘనంగా నివాళులర్పించిన అఖిలపక్ష పార్టీల నాయకులు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన వివాద రైహిత కార్యకర్తగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దేశం పార్టీ కార్యకర్తగా మాచర్ల చంద్ర మౌళి గౌడ్ గుర్తింపు పొందాడని అఖిలపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏక్తా హౌస్ లో స్వర్గీయ వార్డు మాజీ కౌన్సిలర్ మాచర్ల చంద్ర మౌళి గౌడ్ సంతాపసభ జరిగింది. ఈ సంతాప సభ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు దిండి గల రాజేందర్, మడత వెంకట్ గౌడ్, బాస శ్రీనివాస్, సుదర్శనం రంగనాథ్,అబ్దుల్ నబి,షేక్ యాకుబ్ షావలి, సుదర్శన్ కోరి,ముద్రగడ వంశీ, చందావత్ రమేష్ బాబు, మల్లెల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమ నాయకులు రమేష్ గౌడ్, కొత్త వెంకటేశ్వర్లు( సీనియర్ జర్నలిస్ట్) ప్రభునాథ్ యాదవ్, అంజయ్య గౌడ్ తదితరులు స్వర్గీయ మాచర్ల చంద్ర మౌళిగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసారు. అనంతరం అఖిలపక్ష పార్టీల వారు మాట్లాడుతు మాచర్ల చంద్ర మౌళి గౌడ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా మచ్చలేని మనిషిగా వివాద రైహి తుడిగా సుదీర్ఘకాలం పాటు తెలుగుదేశం పార్టీలో పని చేశాడని ఆయన సేవలకు గుర్తింపుగా అప్పటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చే ప్రత్యేక క్రియాశీలక కార్యకర్తగా గుర్తింపు,ప్రశంసలు పొందాడని తెలిపారు. ఇల్లందు పట్టణ ప్రజలకు సుపరిచితుడైన మాచర్ల చంద్రమౌళి గౌడ్ అప్పటి మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్ పీరియడ్లో వార్డు కౌన్సిలర్గా పనిచేశాడని తెలిపారు. తనవార్డు అభివృద్ధికి కృషిచేసి వార్డు ప్రజల మన్ననలను పొందిన ప్రజల మనిషిగ,సౌమ్ముడిగా పేరు గడించాడని అన్నారు. ఆయన మరణం టీడీపీ, స్నేహితులకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది బంధు మిత్రులు స్నేహితులు ఏక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

### క్వింటా మిర్చికి రూ 30 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలి...

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో దామోదర్ రావుకి వినతి పత్రం సమర్పణ



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )**– భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, పిలుపుమేరకు మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ రేపాక పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆదారిత రైతాంగం ఎక్కువగా ఉందని ఆరుగాలం కష్టపడి వరదల కారణంగా నష్టపోయి మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని మిర్చికి క్వింటాకు రూ 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ,కొండవీటి తమాషాయ్య,కావూరి సీతామహాలక్ష్మి. పితాని భానుప్రసాద్, మురలా డానియల్ ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, కొలిపాక శివ ప్రియాంక, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీకి నిలువెత్తు రూపం "పొదెం"

### కష్టకాలంలో కాంగ్రెస్ కార్యకర్తలని కాపాడింది ఆయనే...

### వీరన్న విధేయతకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ ఇచ్చి పట్టం కట్టాలి...

### అమెరికా నుంచి మీడియా మిత్రులతో ఫోన్ లో మాట్లాడి ప్రకటన విడుదల చేసిన పరిమి శ్రీనివాస్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)**– నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పరిమి శ్రీనివాసరావు భద్రాచలం మీడియా మిత్రులతో అమెరికా నుంచి ఫోన్ లో మాట్లాడి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.గత 30సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్క మాటతో తన సొంత నియోజకవర్గమైన ములుగు వదిలిపెట్టి భద్రాచలం వచ్చి పోటీచేసి పది రోజులలో ఎమ్మెల్యేగా గెలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సారథిగా కొనసాగరన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఆయన గట్టిగా నిలబడి కాంగ్రెస్ పార్టీ వాదాన్ని కాపాడడమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లకు ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా కల్పిస్తూ , పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుడన్నారు. వీరయ్య నమ్మిన వారే ఆయనకు ద్రోహం చేశారని,నమ్ముకున్నవారు వెన్నుపోటు పోటు పొడిచి వీరయ్య ఓటమికి కారకులయ్యారన్నారు.కార్స్ అయిన కాంగ్రెస్ వాది వీరయ్యను పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి మంత్రివర్గంలో క్యాబినెట్ హెూదా కల్పించాలని కోరారు.

# సింగరేణి అధికారులను కలిసిన రైల్వే కాంట్రాక్ట్, కార్మికుల ప్రతినిధి బృందం



**ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్)** – ఐఎఫ్టియు టియుసిఐ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిఎం వీసం కృష్ణ, పిఎం మోహనరావు, సివిల్ డీజీఎం, రవికుమార్, జియం కిస్టఫర్ లను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం షేక్ యాకుబ్ షావలి, తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీను, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అధికారులకు వివరిస్తూ సింగరేణి సిఎస్ పి రైల్వే, సైడింగ్, కాంట్రాక్టు కార్మికులు గత 30 సంవత్సరాలుగా,కోల్ రైల్వే ట్రాన్స్ పోర్టు విభాగంలో 12 మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. జాయింట్ సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని, జిఎం పర్సనల్, ఐఆర్, కవిత నాయుడు ని , సివిల్ అధికారులను కలసి రైల్వే టెండర్లోమ్యాన్ పవర్ తగ్గించి కార్మికులకు అన్యాయం చేయొద్దని వివరించగా ఇల్లందు సింగరేణిఅధికారులతో మాట్లాడి పరిష్కరించుకోండి అని తెలియజేశారని ఇల్లందు అధికారులకు వివరించడం జరిగిందని ఆయన బోధించారు. స్పందించిన సింగరేణి అధికారులు లోడింగ్ లేదనే పేరుతో కార్మికులు కుదించటం జరిగిందేమో తెలుసుకుంటాను అని పేర్కొనడం జరిగిందని తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ లోడింగ్ లేదనే పేరుతో కార్మికులను కుదించొద్దని 12 మందికి పని కల్పించాలని వారు అధికారులను కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, లక్ష్మణ్ యాకూబ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ త్రివేణి కిడ్స్ పాఠశాలలో ఉత్సాహంగా ఫన్ ఫెస్ట్ వేడుకలు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**– పట్టణంలోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ ఆధ్వర్యంలో కిడ్స్ ఇంచార్జ్ కవిత ప్రైమరీ ఉపాధ్యాయులు సమక్షంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా చేయడం జరిగింది. ఖమ్మం పట్టణ వాస్తవ్యులు డాక్టర్ షి ల్పారి సదన్ సిద్ధార్థ్ (జనరల్ మెడిసిన్ ఖమ్మం) ముఖ్యఅతిథిగా విచ్చేయగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ కలిసి దేవత విగ్రహాలకు దీపారాధన గావించి పూలమాలలు వేసి పిల్లల్ని ఉద్దేశించి చక్కని విషయాలను ప్రస్తావించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు.. వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ సిహెచ్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదవాడి కళ్ళలో ఆనందం చూడటమే నా ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే జారే

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం**

**బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**

**నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు చెల్లింపులు**





**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా నియోజకవర్గంలో అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడతలో భాగంగా తొలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బెండలపాడు గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో తొలి విడతగా 306 ఇళ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. నేడు లబ్ధిదారులందరూ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ 500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ,రైతుబంధు,అమలు చేయడం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లోనే నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలలో ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఫైనల్ లిస్టు విడుదల చేయబోతున్నామన్నారు. వారు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్మాణ పనులు చేపట్టనున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి,కీసరి కిరణ్ రెడ్డి, మల్లెం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పొదెం వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు పోదెం. వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని పలువురు ఉపాధ్యాయులు బుధవారం అభిప్రాయపడ్డారు. టేకులపల్లి మండలంలోని కుంటల్ల, అందుగులగూడెం,మంగలి తండా, ఎర్రాయిగూడెం పాఠశాలలలో ,సుమారు 30 సంవత్సరాలకు పైగా, అనేకమంది విద్యార్థిని ,విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యనందించి, విద్యాబుద్ధులు నేర్పిన పొదెం వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని, బోడు గ్రామంలోని వారి ఇంటి వద్ద తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) టేకులపల్లి మండల అధ్యక్షులు బి.రామరాజు అధ్యక్షత జరిగిన ,సంతాప సభలో జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అన్నారు. పోదెం వెంకటేశ్వర్లు అకాల మరణం మండల విద్యాశాఖకు అదేవిధంగా టిపిటిఎఫ్ కు, వారి కుటుంబానికి తీరని లోటని,వారి కుటుంబంలో వారు లేని లోటును ఎవరు పూడ్చలేరన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ను ఇప్పించుటలో టిపిటిఎఫ్ టేకులపల్లి మండల శాఖ , జిల్లా శాఖ సహకరిస్తుందన్నారు. ఈ సంతాప సభలో ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలతో చిత్రపటానికి నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సంతాప సభలో టిజి టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు,జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు, టీఎస్ ఏటీఎఫ్ జిల్లా నాయకులు పూనెం బాలరాజు, వెంకటేశ్వర్లు సతీమణి సుజాత, కుటుంబ సభ్యులు చంద్రయ్య, శ్రీనివాస్, ముత్తయ్య, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ పాఠశాలలకు, వసతి గృహాలకు సామాగ్రి సరఫరా కోసం సీల్డ్ టెండర్లకు ఆహ్వానం

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్**



**భద్రాచలంఐటీడీఏ, సూర్య(మేజర్‌న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలకు, వసతి గృహాలకు కావలసిన డ్యూయల్ డెస్క్ బల్లలు, గ్రీన్ బోర్డ్స్ స్టీల్ వంట సామాగ్రి సరఫరా నిమిత్తం సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెండర్ లో పాన్ కార్డు, టిన్ కార్డు నంబర్లు, బ్యాంక్ ఖాతా అన్ని అర్హతలు కలిగిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన వారు పాల్గొనవచ్చునని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల టెండర్ దారులు ఉపసంచాలకులు (గి.సం.) శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి ఈనెల 6 తేదీ నుండి 10 వరకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు టెండర్ షెడ్యూల్స్ పొందవచ్చునని, టెండర్ షెడ్యూల్ ధర రూ.3 వేలు, ఉప సంచాలకులు (గి. సం.) శాఖ ఐటీడీఏ భద్రాచలం పేరున ఎస్బిఐ భద్రాచలంలో చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందవచ్చునని, ధరావత్ సొమ్ము రూ.3లక్షలడిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్ షెడ్యూల్ తో పాటుగా టెండర్ బాక్స్ లో సమర్పించాలని ఆయన తెలిపారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ ఆఖరి తేదీ ఈనెల 10న సాయంత్రం నాలుగు గంటల లోపు ఉపసంచాలకులు, (గి. సం.) శాఖ, ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం టెండర్ బాక్స్ లో సమర్పించాలని, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం సమావేశ మందిరంలో హాజరైన టెండర్లదారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోబడునని తెలిపారు. టెండర్ దారులు శాంపిల్స్ తీసుకొని రావాలని, సెలవు దినములలో ఆఫీసు తెరిచి ఉంచబడునని, ఆసక్తి గలవారు దరఖాస్తులను పొందవచ్చునని ఆయన తెలిపారు.

# విద్యార్థులు చదువులలో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** పదవ తరగతి పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి రానున్న భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని పార్కల గండి బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన భవిష్యత్తులో పిల్లలు తీసుకోవలసిన సూచనల సలహాల కార్యక్రమం ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎటువంటి జంకు లేకుండా దేనికి అధైర్య పడకుండా పరీక్షలలో పాల్గొని మంచి ఉత్తీర్ణత సాధించి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించి తదుపరి చదువులో ఉన్న ఇంటర్మీడియట్, ఎంసెట్ నీట్ ఎగ్జామ్స్ కు ఎలా ప్రిపేర్ కావాలి, డిగ్రీ పూర్తి చేసిన తర్వాత భవిష్యత్తులో యుపిఎస్సి నిర్వహించే సివిల్ సర్వీసెస్, టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్స్, వన్ టూ త్రీ ఫోర్ అండ్ బ్యాంక్, రైల్వే, పోలీస్, అగ్రికల్చర్ రిక్రూట్మెంట్ ఎగ్జామ్స్ కు ఎలా ప్రిపేర్ కావాలో మెలుకువలు వివరించారు. ఎటువంటి పరిస్థితులలో అపజయం పొందిన కృంగిపోకుండా మరల గట్టిగా ప్రయత్నించాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ట్రైబల్ విద్యాసంస్థల నుండి వెళ్లి ఎన్నో గొప్ప శిఖరాలను ఆరోదించిన మాలోతు పూర్ణ, ఆనంద్ ఎవరెస్టు శిఖరాలను ఎక్కారని ఆయన గుర్తు చేశారు. భద్రాచలం నుండి వెళ్లిన త్రిష అనే అమ్మాయి ఇంటర్నేషనల్ క్రికెట్ లో రాణిస్తుందని తెలిపారు. ఈ దిశలోనే విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువులలో ప్రత్యేక ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ స్కూల్స్ ఇంచార్జ్ అజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినికి రూ 10వేల ఆర్థిక సహాయం అందించిన ముద్రగడ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** బీఎస్సీ నర్సింగ్ చివరి సంవత్సరం చదువుతున్న నిరుపేద జీవనశ్రీ ఫీజు చెల్లించలేని స్థితిలో చదువు ఆగిపోతున్న టువంటి దశలో తన మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న టిడిపి నేత ముద్రగడ వంశీ బుధవారం జీవన్‌శ్రీకి కళాశాలకు పరీక్ష ఫీజు నిమిత్తం ఫోన్ పే ద్వారా రూ 10వేలను చెల్లించి చేయూతనందించారు. ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ శేషగిరి బస్తీకి చెందిన కడెం సాంబమూర్తి అనారోగ్య కారణాలవల్ల ఒక కాలును తీసివేయడంతో పనిచేయలేని పరిస్థితిలో ఆర్థిక ఇబ్బందులు చుట్టూ ముట్టాయి. ఈ క్రమంలో తన కూతురు జీవనశ్రీ బీఎస్సీ నర్సింగ్ చివరి సంవత్సరం పరీక్ష ఫీజు కట్టలేని స్థితిలో చదువు కొనసాగించలేని, ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని జీవనశ్రీ తండ్రి కడెం సాంబమూర్తి తన ఆర్థిక పరిస్థితిని తన కుమార్తెకు ఫీజు చెల్లించలేని స్థితిలో చదువు ఆగిపోతుందని ఆర్థిక సహాయాన్ని అందించాలని టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు చందావత్ రమేష్ బాబు, మట్టల రత్నాకర్ లను కోరడంతో వెంటనే వారు టిడిపి నేత ముద్రగడ వంశీని సంప్రదించి జీవనశ్రీ కుటుంబ నేపథ్యాన్ని తెలియపరచి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. స్పందించిన ముద్రగడ వంశీ జీవన్ శ్రీ ఇంటికి వెళ్లి వివరాలను తెలుసుకొని వారికీ ధైర్యం చెప్పారు. అనంతరం ఫీజును ఫోన్ పే ద్వారా కాలేజీ యాజ మాన్యానికి చెల్లించారు. ఈ నెలలో జరుగుతున్న పరీక్షలను కష్టపడి చదివి మంచిగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ముద్రగడ వంశీ కోరారు. ఏదైనా భవిష్యత్తులో చదువు విషయమై ఆర్థికంగా అవసరం ఉన్నప్పుడు తమను సంప్రదించాలని అధైర్య పడవద్దని తాము ఉన్నామని ఆ కుటుంబానికి చదువుల తల్లి సరస్వతి జీవనశ్రీకి టిడిపి నేత ముద్రగడ వంశీ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, పొదిల శ్యామ్ సుందర్, చెలిమెల బాబు, దాసరి గోపాలకృష్ణ, అయ్యోరి నాగరాజు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

**9446 మంది విద్యార్థుల హాజరు**

**493 మంది గైర్హాజరు**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖధికారి హెచ్. వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ భాష (తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, జిఎఫ్సి) గాను పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జనరల్, వొకేషనల్ మొత్తం 9939 మంది విద్యార్థులు ఉన్నారని ఇందులో జనరల్ 7532, ఒకేషనల్ 2407 మంది విద్యార్థులు ఉండగా బుధవారం పరీక్ష కేంద్రానికి జనరల్ 7284, ఒకేషనల్ 2162 మొత్తం హాజరైన అభ్యర్థుల సంఖ్య 9446 మంది అని అదేవిదంగా జనరల్ 248, ఒకేషనల్ 245 మొత్తం 493 మంది విద్యార్థులు గైర్హాజరైయారని ఆయన తెలిపారు. ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్కి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మందకృష్ణ పిలుపుతో డప్పు ప్రదర్శన ర్యాలీ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నేతలు డప్పు ల ప్రదర్శన, ర్యాలీ నిర్వహిం చారు. ఖమ్మం ఫెవిలియన్ గ్రౌండ్ నుండి.... జడ్పీ సెం టర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన మహా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా తూరుగంటి అంజ య్య మాదిగ ( మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు) అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ (ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ) మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఏ ,బి ,సి ,డి, లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎమ్మెల్యే లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే రెండు మంత్రి పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల, గ్రామాల, నుంచి డప్పులతో, మాదిగలు ఖమ్మం ఫేవలియన్ గ్రౌండ్కి చేరుకున్నారు. అక్కడ నుండి డప్పు వాయిద్యాలతో... రకరకాల విన్యాసాలతో డప్పు మహా ర్యాలీ జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, ఎమ్మెస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, మంద గోపాలరావు, చింతిరాల రాజేష్,నాగభూషణం, బెల్లంకొండ రవి,తోళ్ళ సురేష్, కంచర్ల మోహన్, కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెల్లి నాగేశ్వరరావు, సూర్య పెల్లి, వెంకటరత్నం మాదాసు వెంకన్న, గోవిందా సురేష్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి, ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్, రామారావు, కోట కోటి, డేవిడ్, గద్దల రమేష్, కత్తుల శ్రీను, వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్, నాగరాజు, శేఖర్, వెంకన్న, చిలుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





## నర్సరీని పరిశీలించిన అదనపు కలెక్టర్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని గార్లపాడు గ్రామ ంలో ఏర్పాటు చేసిన నర్సరీని బుధ వారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ఎంపీడీవో రురావత్ రమాదేవితో కలిసి సందర్శించారు. నర్సరీలోని మొక్కల పెంపకం తీరును, నర్సరీ అభివృద్ధిని ఆమె పరిశీలించారు. ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. నర్సరీలోని వివిధ జాతులకు చెందిన పండ్ల, పూల మొక్కలతో పాటు ఆరోగ్య సంబంధిత ( రణపాల, అశ్వగంధ) వంటి మొక్కల పెంపకం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలాలను పరిశీలించి త్వరితగతిన మార్కింగ్ చేసుకొని ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఈజీఎస్ ఏపీవో కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి సమత, ఫీల్డ్ అసిస్టెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి రోజు మొదలైన మొదటి సంవత్సర పరీక్షలు

**– ఉత్సాహంగా పరీక్షలకు హాజరైన విద్యార్థులు.**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** 2024 – 25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. పెనుబల్లి మం డలంలో టేకులపల్లి మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుబల్లి కేంద్రాలలో బుధవారం మొదటి సంవత్సరం తెలుగు పరీక్ష కు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహ ంగా పాల్గొన్నారు. ప్రభుత్వ జూని యర్ కళాశాల పెనుబల్లి కేంద్రంలో 107 మంది విద్యార్థులకు 105 మంది పరీక్షలకు హాజరవుగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా టేకులపల్లి మోడల్ స్కూల్ నందు 149 మందికి గాను 144 పరీక్షలకు హాజరయ్యారు హాజరు కాగా ఐదుగురు గైర్ హాజరయ్యారు. మొదటిరోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రశాంతంగా మొదలయ్యాయి. మొదటిరోజు పరీక్ష కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల వరకు పోలీసులు ఆంక్షలు విధిస్తూ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ ని పక్కాగా అమలు చేశారు. విఎం బంజర్ ఎస్సై కే వెంకటేష్ కేంద్రాల వద్ద నిఘా ఏర్పాటుచేసి పరివేక్షించారు.

## రుక్కీ తండా జీపీ ని ఆకస్మికంగాతనిఖీ చేసిన డిఎల్పిఓ

**–వేసవికాలం లో మంచినీటి సమస్యపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**–100% ఇంటి పన్ను లక్ష్యంగా పనిచేయాలి**





**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్** పంచాయతీకి సంబంధించిన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డి ఎల్ పి ఓ ఆర్ రాంబాబు సూచించారు.బుధ వారం రు క్కితండ గ్రామపంచాయతీ లో ఆయన రికార్డ్ లను పరిశీలించారు అనంతరం నర్సరీ కంపోస్ట్ షెడ్డు స్మశాన వాటిక ను వాటికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అభివృద్ధి పనుల పై దృష్టి సారించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఎఎంపీడీఓ జి రవీందర్.పంచాయతీ అధికారి. పి. ప్రభాకర్ రెడ్డి. పంచాయతీ సెక్రటరీ ఎండి ఫజల్. సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కమిషనర్ చాంబర్ వద్ద మహిళ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

**–అసిస్టెంట్ కమిషనర్ ప్రోద్బలంతో గత ఆర్ఐ సుధాకర్ వేధింపులు**



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: మున్సిపల్ కార్పోరేషన్ లో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పని చేస్తున్న డి.మాదవి బుధవారం కార్పొరేషన్ కమిషనర్ చాంబ ర్ వద్ద మాత్రలు మింగి ఆత్మహత్నానికి ప్రయత్ని ంచింది. జరిగిన సంఘటనపై బాధితురాలు, కార్పొరేషన్ వర్గాల కథనం మేరకు.. కొంతకాలంగా మాధవి కార్పొరేషన్ కార్యాల యంలో ని రెవెన్యూ విభాగంలో అటెండర్ గా పని చేస్తుంది. ఆమె పోస్ట్ (మురికి కాలువలు తీయడం) పబ్లిక్ హెల్త్ విభాగం. ఇటీవల కమిషనర్ అంతర్గత బదిలీల్లో భాగంగా ఆమెను తిరిగి పబ్లిక్ హెల్త్ (శానిటేషన్) విభాగానికే పంపి ంచారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని శానిటేషన్ లో పని చేయలేనని ఆమె తెలిపారు. కనీసం కొద్దిరోజులైనా పని చేయాలని కమిషనర్ సూచించారు. ఆయన ఆదేశాలు పాటిం చకుండా నాటి నుంచి ఆమె విధులకు గైర్ హాజరు కావడ ంతో కార్పొరేషన్ కమిషనర్ షో కాజ్ నోటీస్ జారీ చేశారు. ఆమె నుంచి రిప్లై లేకపోవడంతో వారం రోజుల కిందట సస్పెండ్ చేశారు. దీంతో మనస్థాపం చెంది బుధవారం ఆమె కమిషనర్ అభిషేక్ ను కలిసేందుకు వచ్చింది. ఆ సమయం లో ఆయన అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతున్నారు. ఆమె విషయం తెలుసుకున్న అధికారులు పోలీసులు సమా చారం అందించారు. ఈ లోగానే ఆమె మాత్రం మింగి కుప్ప కూలు తుండగా పోలీసులు సాయంతో హుటాహుటిన ఆసు పత్రికి తరలించారు. తనను అకారణంగా సస్పెండ్ చేసారని మనస్తా పం చెంది ఆత్మహత్యా యత్నం కు పాల్పడినట్లు ఆమె తెలివి ంది. గతంలో ఆర్ ఐ గా పని చేసి ప్రస్తుతం మహబూబాబాద్ లో ఉన్న ఆర్ఐ సుదాకర్ తనని లైంగికంగా వేదించే వాడని ఆమె ఆరోపించింది. 2019 లో రెండు పోలీస్ కేసులు నమోదయ్యాయని పేర్కొంది. ఆ కేసులను దృష్టిలో ఉంచుకొని అసిస్టెంట్ కమీషనర్ సహాయంతో ఆర్ఐ సుధాకర్ తనను సస్పెండ్ చేయించారని ఆమె ఆరోపించింది. ప్రస్తుతానికి ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

## ఇల్లందు టు కారేపల్లి వైయ డోర్నకల్ ఆర్టీసీ బస్సు సర్వీస్ నడపాలి భూక్య శివ



**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి7)మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నేత శివ నాయక్ సమావేశంలో మాట్లాడుతూ..ఆర్టీసీ సర్వీసు ఇల్లందు టు డోర్నకల్ తక్షణమే ప్రారంభించాలని ఇల్లందు డిపో మేనేజర్కి కోరడం జరిగింది.డోర్నకల్ బర్లగూడెం పాత కమలాపురం కొత్త కమలాపురం పోచారం కమలాపురం దుబ్బ తండ మేకల తండా గెట్ కారేపల్లి సివిల్ గూడెం క్రాస్ రోడ్ కారేపల్లి హెడ్ కోటర్ భాగ్యనగర్ అప్పయ్యగూడెం ఎన్టీఆర్ నగర్ అలియా తండా మొదలైన గ్రామాల మీదుగా ఆర్టీసీ సర్వీస్ గంటకు ఒక బస్సు ఏర్పాటు చేయాలని కోరారు ఇవ్వాల నుండి ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరు కావడానికి చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు ఎగ్జామ్ సెంటర్ కి విద్యార్థులు రావాలంటే తల్లిదండ్రులను పట్టుకొచ్చి ఎగ్జామ్స్ సెంటర్ కు వెళ్లే పరిస్థితి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది అందుకనే అధికారులు తక్షణమే స్పందించి ఆర్టీసీ బస్సును ప్రారంభించాలని కోరారు దీన్ని వలన సుతారీ పని చేసుకుని జీవనం గడుపుకునే వారు కూరగాయల వ్యాపారం చేసేవారు కూలీ పనులకు వెళ్లేవారు పాల వ్యాపారస్తులు రైతులకు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని పైన పేర్కొన్నటువంటి ఊర్లకి గవర్నమెంట్ ఆర్టీసీ బస్సు అంటే ఈ ప్రాంత వాసులకి తెలియదు అంటే ఉన్నటువంటి అధికారులే అర్థం చేసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు తక్షణమే అధికారులు బస్సును ప్రారంభించాలని కోరారు.లేని పక్షంలో బలమైన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## పగలు వేసవి తాపం- రాత్రి చలి.. మంచు..

**– పెనుబల్లి మండలంలో విచిత్ర వాతావరణం**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండల కేంద్రంలో విచిత్ర వాతావరణం నెలకొంది. పగటిపూట వేసవితాపం, రాత్రులు చలి మంచు.. పెనుబల్లి మండలంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు నమోదు తో ఎండలు మండుతు న్నాయి. రాత్రులు ఒక్క సారిగా వాతావరణం చల్లబడి చలికా లాన్ని గుర్తుచేస్తూ చలి వేస్తూ ఉదయం ఎనిమిది గంటల వరకు పొగ మంచు అమ్మేస్తుంది. రాత్రి పూట వాతావరణం చల్లబడటం ఒకింత ఆనందంగా ఉన్నా పగటిపూట భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో ఎండ తాపం ప్రజల్ని అల్లాడి స్తుంది. వాతావరణ పరిస్థితులు విచిత్రంగా ఉన్నాయని వాకింగ్, జాగింగ్ చేసేవాళ్ళు చర్చించుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు.

# సమాజ సేవకు వయసుకు, డబ్బుకు సంబంధం లేదు సేవ చేయాలనే గొప్ప మనసు ఉండాలి..



**- పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత**

**- కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ కుసంపూడి మధు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

బుదవారం నాడు స్థానిక ఎన్టీఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను యనముల అజయ్ దాతృత్వంతో కుశెంపూడి మధు చేతుల మీదుగా అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ కుసంపూడి మధుగారు మాట్లాడుతూ యువసేవ సమితి ప్రారంభికులు జొన్నలగడ్డ రాజు కుటుంబ పరిస్థితి చూసిన మధ్యతరగతి కుటుంబం , రాజుతో పాటు సేవ చేస్తున్న యువకులు కూడా చాలా చిన్న వయసు వారు కానీ వారు సేవ చేయాలనే తాత్పర్యం కలిగి ముందుకు సాగుతున్న ఇలాంటి వారిని ప్రోత్సహించటం, సమాజంలో ఇలాంటి యువత సమాజ సేవ చేస్తూ వీరు శక్తికి మించిన వయసుకు మించిన సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు, ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాట్లు వితరణ చేసిన యనముల అజయ్ కి ధన్యవాదాలు. మా కాకతీయ విద్యాసంస్థల ద్వారా డిగ్రీ ఇంటర్మీడియట్ ఒకేషనల్ చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కలిగిస్తూ, కొంతమందికి ఉచితంగా చదివిస్తూ సమాజ సేవలో మా వంతుగా ఉడతా భక్తి సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నము అని మీరు కూడా సమాజ సేవ లో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుతూ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యనమల అజయ్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాన్ని నాకు కలిగించిన యువసేవ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీరు చదివిన ప్రశ్నలు అన్ని ఎగ్జామ్ లో వచ్చి మీరు మంచిగా రాయాలి అని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకుడు జొన్నగట్ల రాజు మాట్లాడుతూ యనమల అజయ్ కి ఇలాంటి కార్యక్రమాలు సపోర్ట్ చేసిన ప్రత్యేకతకు సేవా సమితి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో యువసేన సమితి ఇన్చార్జులు ఈదుల ప్రిన్స్, తన్నీరు మురళి కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు శివ, వెంకటేశ్వరరావు ,రాజేష్ యువసేవ సమితి సభ్యులు మల్లెల వెంకీ ,పూర్ణ కంటి శ్యామ్, జానపద ప్రదీప్, అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే వెలుగు.... అంతా చీకటే.....





-స్త్రీనిధి రుణాలు గోల్ మాల్

-నిజాయితీకి నిందలా..?

-మండలంలో కోట్ల రూపాయల కుంభ కోణం

-పనితీరు మార్చుకోవాలన్నందుకు పరోక్ష దాడి

-వారు చేస్తున్న ఆరోపణ అవాస్తవం

-అవినీతి చిట్టా.. అధికారుల దృష్టికి

-సొమ్ము రికవరీ చేసే వరకు ఉపేక్షించేది లేదు

-మీడియా సమావేశంలో ఏపియం బీరవల్లి రాంబాబు

**కల్లూరు మార్చి 5 (సూర్య న్యూస్):**

మండలంలో స్త్రీనిధి రుణాలు గోల్ మాల్ అయ్యాయని,సెర్ప్ లో పనిచేస్తున్న కొంతమంది అధికారులు డ్వాక్రా సభ్యుల నుంచి స్త్రీనిధి రుణాలు రికవరీ చేసినప్పటికీ జమ చేయకపోవడంతో ప్రశ్నించినందుకు కావాలనే నిందారోపణ చేస్తున్నారని బుధవారం స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపిఎం బీరవల్లి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 31 గ్రామపంచాయతీలకు 7 క్లస్టర్లు ఉన్నాయని 46 మంది గ్రామ దీపికలు పనిచేస్తున్నారని తెలిపారు.1693 డ్వాక్రా గ్రూపులు ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల 900 గ్రూపులు మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు. ఉన్న గ్రూపులలో స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా కాకపోవడంతో అనుమానం వచ్చి ఒక కస్టర్ ని ఆడిట్ చేయించడం జరిగిందని తెలిపారు. ఆడిట్ లో సుమారు 54 లక్షల రూపాయలు గోల్ మాల్ జరిగినట్లు నిర్ధారించడం జరిగిందని అన్నారు. అందులో కొంతమంది ఉద్యోగులు తప్పు చేసినట్లు ఒప్పుకొని రికవరీ చేస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు.ఈ క్రమంలో శ్రీనిధి రుణాలు రికవరీ చేయడం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నిధులు రికవరీ చేయాలని ఆదేశించడంతో సొమ్ము రికవరీ చేయాల్సి వస్తుందని అవినీతికి పాల్పడిన కొంతమంది ఉద్యోగులు కావాలనే దురుద్దేశంతో వారితో అసభ్యంగా మాట్లాడానని నిందలు వేస్తున్నారని అన్నారు. కానీ వారు ఆరోపిస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని కేవలం విధి నిర్వహణ గురించి మాత్రమే మాట్లాడటం జరిగిందని తెలిపారు. పనితీరు సక్రమంగా లేని 15 మందికి మెమో జారీ చేయడంతో సమస్యని మరింత ఉధృ తం చేస్తూ అస్సలు విషయాన్ని పక్కతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వెల్లబుచ్చారు. మండలంలో స్త్రీనిధి రుణా లు అవకతకలు జరిగినట్లు రికార్డు పరమైన ఆధారాలు ఉన్నట్టు తెలిపారు. ముందస్తుగానే మండలంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఏ పంచాయతీలో ఎంత అవినీతి జరిగిందో లెక్కలతో సహా జిల్లా కలెక్టర్ , ప్రాజెక్టు డైరెక్టర్ కి అందజేయనున్నట్టు తెలిపారు. ఎవరు ఎన్ని నిందలు వేసిన ఉన్నత అధికారుల సహకా రంతో నిధులు రికవరీ చేపిస్తామని అన్నారు. అయితే ఇంత అవినీతి జరుగుతుంటే గత పది సంవత్సరాల నుండి సెర్ప్ అధికారులు ఎందుకు స్పందించలేదని మండలంలో చర్చనీయంగా మారింది. అవినీతికి పాల్పడిన వారికి కొమ్ముకాశారా..? అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. స్త్రీనిధి రుణాల అవకతవకల్లో ఎవరి ప్రమేయం ఎంతుందనేది తెలియాలంటే మండలంలో అన్ని క్లస్టర్లను నిష్పక్షపా తంగా ఆడిట్ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. పూర్తిస్థా యిలో నిష్పక్షపాతంగా ఆడిట్ జరిగితే కోట్ల రూపాయలు స్త్రీనిధిలో జమ అవుతాయని అంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సంబ ంధిత శాఖ పిడి దృష్టి సారించి స్త్రీనిధి రుణాలు రికవరీ చేయించి అక్ర మార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. వాస్తవాలను వెలికి తీసే క్రమంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే..

# తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

**-సత్తుపల్లి డి సీ సి బి బ్యాంకు డిప్యూటీ రిజిస్టర్ ఏ శ్రీనివాసరావు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లిలో బుధవారం రుణాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ రుణాలు, వి ద్యారుణాలు, గదెల రుణాలు, ము ద్ర రుణాలు, మార్ట్ గేజ్ రుణాలు పొందిన వారు వాయిదాల పద్దతిలో సకాలంలో చెల్లించాలని కోరారు. వ్యవసాయ రుణాలు పొందిన వారు ఏడాది లోపు రెన్యువల్ చేయడం ద్వారా 7శాతం మాత్రమే వడ్డీ పడుతుందని, నిర్దిష్ట తేదీ లోపు చెల్లించిన వారికి తిరిగి 3శాతం వారి ఖాతాకు జమ అవుతుందని తెలిపారు. అలా కాకుండా ఏటాది లోపు రెన్యువల్ చేయక పోయినచో అధిక వడ్డీ చెల్లించవలసి వస్తుందని, ఇంకా ఎక్కువ సమయం అయినచో ఎన్ పి ఏ ఖాతాదారులుగా గుర్తించబడు తున్నారని అన్నారు. ఈ విషయంపై బ్యాంకు ఖాతాదారులు అందరూ అవగాహన పెంచుకొని సరైన సమయంలో చెల్లించాలని కోరారు. ఎన్ పి ఏ ఖాతాదారులు ఈనెల 15 లోగా రెన్యువల్ చేసుకోవాలని, ఏ విధమైన బ్యాంక్ అవసరాలు ఉన్న ఎటువంటి సందేహాలు ఉన్న నేరుగా ఖాతాదారులే తమ బ్యాంకును సంప్రదించాలని, దళారుల వద్దకు వెళ్లవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ప్రవీణ్ మేనేజర్లు జి కిషోర్ ,శివ సత్యనారాయణ, సూపర్వైజర్ లు జనార్ధన్ రాకేష్ పాల్గొన్నారు.

# శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల సంబురాలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

నల్గొండ, వరంగల్ ,ఖమ్మం పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో బుధవారం బోనకల్ లో పిఆర్టియు నాయకులు సంబురాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అంకితభావంతో పనిచేస్తారని పిఆర్టియు జిల్లా నాయకులు చింతల రవికుమార్ అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శాసనమండలిలో తన గొంతును వినిపిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో దివ్యాంగుల అర్జీదారులకు ఉచిత భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించి, దివ్యాంగులకు బోజనం వడ్డించారు.ఖమ్మం కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు. 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

# క్రచ్ సెంటర్‌ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి...

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు
-పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు
-కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






ఖమ్మం (సూర్య బ్యూరో):
క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్థవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లేప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...!

- మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి
- ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి
- ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి



ఖమ్మం (సూర్య బ్యూరో):
పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ దని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు :పోలీస్ కమిషనర్




ఖమ్మం (సూర్య బ్యూరో):
వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభి ంచారు. పోలీస్ కమిష్నర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధ వారం రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ కంటి చూపును మెరుగుపరచుకోవడం, అలాగే కంటి చూపు సరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈనెల 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్పర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు,ప్రార్ధన మందిరాలలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలి..

-కారేపల్లి ఎస్ఐ ఎన్.రాజారాం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి మార్చి7) మండలంలోని అన్ని గ్రామాలలో దేవాలయాలు ప్రార్ధన మందిరాలలో నిర్వాహకులు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం సూచించారు. బుధవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ గుడి, మసీద్, చర్చ్, ఇతర అధ్యాత్మిక స్థలాల వద్ద సీసీ కెమెరాలు పెట్టుకోవటం ద్వారా ఎలాంటి ఘటనలు జరిగినా దోషులను గుర్తింపు, నేరాలు జరగకుండా నియంత్రణ చేసుకోవచ్చున్నారు. ప్రస్తుత పరిస్థితులలో సీసీ కెమెరాల అవశ్యకత పెరిగిందని దానిని దృష్టిలో ఉంచుకోని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోలాని కోరారు.

## నర్సరీని పరిశీలించిన అదనపు కలెక్టర్



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):
మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ఎంపీడీవో రురావత్ రమాదేవితో కలిసి సందర్శించారు. నర్సరీలోని మొక్కల పెంపకం తీరును, నర్సరీ అభివృద్ధిని ఆమె పరిశీలించారు.

ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. నర్సరీలోని వివిధ జాతులకు చెందిన పండ్ల, పూల మొక్కలతో పాటు ఆరోగ్య సంబంధిత ( రణపాల, అశ్వగంధ) వంటి మొక్కల పెంపకం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలాలను పరిశీలించి త్వరితగతిన మార్కింగ్ చేసుకొని ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఈజీఎస్ ఏపీవో కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి సమత, ఫీల్డ్ అసిస్టెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో.. అంతరాయం లేని విద్యుత్ సరఫరా...

## – సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు..లైన్లో మరమ్మతులు

## -విద్యుత్ సమస్యలపై వినియోగదారులకు అవగాహన..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**





వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పకడ్బందీ కార్యాచరణ నిర్వహిస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే వేసవికాలంలో విద్యుత్ వినియోగం దాదాపుగా రెట్టింపు అవుతుంది. గత ఏడాది ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించి చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయం తగ్గించేందుకు సబ్ స్టేషన్ లో లోడ్ తగ్గించేందుకు ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్లను అందుబాటులోకి తీసుకు వచ్చారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ వినియోగాన్ని బట్టి హై లోడ్, సింగిల్ లోడ్ నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. లైన్ మరమ్మతులు, వంగిన విద్యుత్ స్తంభాల తొలగించడం, విద్యుత్ తీగల వద్ద అంతరాయం కలిగించే చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టారు. సబ్ స్టేషన్ ఫీడర్ పరిధిలో జంక్షన్ లను మరమ్మతులు చేశారు. వేసవిలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ వినియోగదాలకు అందించడమే లక్ష్యంగా పూర్తిస్థాయిలో విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు.–మరమ్మతులు – అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం సబ్ స్టేషన్ పరిధిలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగా మరమ్మతుల పనులు చేశారు. 11 కెవి పెంట్లం లైను ప్రస్తుతం ఉన్న 11 కెవి నామవరం ఫీడర్ నుండి వేరుచేసి కొత్త విసిబి ఏర్పాటు చేసి 174 అమ్స్ ఉన్న లోడును బిఫర్కేషన్ చేసి 124లోడు లోకి ఉపశమనం చేశారు. మండలంలోని ఎర్రగుంట, నర్సాపురం, పెంట్లం, అన్నపురెడ్డిపల్లి పంచాయితీ గ్రామాల్లో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. –నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం– మండలంలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యమని విద్యుత్ ట్రాన్స్కో ఏఈ సాయి తరుణ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ ట్రాన్స్కో అధికారుల ఆదేశానుసారం సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండలంలోని విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా కార్యాచరణ ఏర్పాటు చేసుకొని చర్యలు చేపట్టామన్నారు. వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సొంత మరమ్మతులు చేసుకొని ప్రమాదాల బారిన పడద్దని సూచించారు. మండలంలోని రైతులు, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా, వినియోగం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి

## – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–**



జిల్లా అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అయి తే.. సమగ్ర అభివృద్ధి బాధ్యత టీఎన్జీ వోస్ నాయకులదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ సంఘ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితు లకనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడానికి, విస్తరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో సంఘం తరఫున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వ యం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య, జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యంగా ఎదిగి ఎంబీబీఎస్ పట్టా సాధించిన కునుసోతు నందిత

## -తండ్రి కొనుసోతు రూప్ సింగ్ ఆశయానికి ఊపిరిపోసిన కుమార్తె..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**





పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనే మాట కునుసోతు నందిత విషయ ంలో నిజమయింది. అతి సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నందిత చిన్ననాటి చదువుల నుండే ప్రత్యేక ప్రతిభను కనబరిచి ప్రతి మెట్టులో ఉత్తీర్ణత సాధించి తండ్రి ఆశయ సాధన కోసం ఎంబీ బీఎస్ పట్టాను సాధించి పల్లె గ్రామంలో విద్యా కుసుమ ంగా వికసించి పేరు గడించింది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన ఉత్తమ రైతు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కునుసోతు రూప్ సింగ్ కు ఇద్దరు సంతానం. రెండో సంతానముగా జన్మించిన నందిత చిన్ననాటి చదువుల నుండి చదువుల పై ఆసక్తి కలిగి ఎలాగైనా అనుకున్నది సాధించాలనే పట్టుదలతో మక్కువతో విద్యను అభ్యసించి తన తండ్రి మాజీ సర్పంచ్ రూప్ సింగ్ కు ఉన్నపేరు ప్రతిష్టలను మరింతగా పెరిగే దిశలో పట్టుదలతో చదివి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టాను సాధించడంతో మండల ఆడబిడ్డగా పలువురు అభినందిస్తున్నారు.

మాజీ సర్పంచ్ రూప్ సింగ్ అంటే ఈ ప్రాంతంలో తెలియని వారు ఉండరు ఆయన కుమార్తె ఎంబీబీఎస్ పట్టాను సాధించిందంటే మల్కారం ప్రజలు తమ ఇంటిలో బిడ్డ పట్టాను సాధించినట్లుగా తమకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే నేటి విద్యార్థిని విద్యార్థులు కును సోతు నందిత ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన చదువులను చదివి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# అదుపుతప్పి పల్టీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ఫల్టీ కొట్టింది. ఈ సంఘటన మండల పరిధిలోని తనికెళ్ల సమీపంలో రాష్ట్రీయ ప్రధాన రహదారి పక్క న బుదవారం చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. సత్తుపల్లి డిపోకు చెందిన ఇంద్ర సూపర్ లగ్జరీ బస్సు హైదరాబాద్ నుంచి సత్తుపల్లి వెళుతుంది. ఈ క్రమంలో ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎటువంటి ప్రాణ నష్టం జరగక పోవటంతో ప్రయాణికులు వూపిరి పీల్చుకున్నాను. సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

## – రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల వరంగల్ క్రాస్ రోడ్డులో కామ్రేడ్ దండి భాస్కర్ జ్ఞాపకార్థంగా అక్కడి మదిన టెంట్ హౌస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ కూల్ క్యాన్లతో చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన దండి భాస్కర్ చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున స్వచ్ఛ ంద సంస్థలతోపాటు సమాజ స్పృహ కలిగిన ప్రతి ఒక్కరు చలివేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపాలని పిలుపునిచ్చారు . అలాగే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన సిపిఐ నాయకుడు, మదిన టెంట్ హౌస్ యజమాని షేక్ జానీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, నాయకులు దండి రంగారావు, వెన్నం భాస్కర్ , వెంపటి రాము, రజబెల్లి, లగిశెట్టి రమేష్, బూరెల రాము, ఇమ్మటి వినయ్, వంశీ, పేరాల ఆనంద్ , వడ్లకుండ వీరబాబు , శేఖర్ , ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు పానమాకుల కృపాకర్ , చింతల ఉదయ్, శ్రీరంగం సాయి, షేక్ సోహెల్, వెన్నం విషిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్ర బస్సు బోల్తా ఘటన పై మంత్రి పొంగులేటి విచారం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



కొణిజర్ల మండలం తనికెళ్ళ సమీపంలో ఇంద్ర బస్సు బోల్తా పడింది. ఈ ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఘటనలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులను ఆదేశించారు. ప్రమాద ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

## మందకృష్ణ పిలుపుతో డప్పు ప్రదర్శన ర్యాలీ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నేతలు డప్పు ల ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం ఫెవిలియన్ గ్రౌండ్ నుండి.... జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన మహా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా తూరుగంటి అంజయ్య మాదిగ ( మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు) అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ (ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ) మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఏ ,బి ,సి ,డి, లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎమ్మెల్యే లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే రెండు మంత్రి పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల, గ్రామాల, నుంచి డప్పులతో, మాదిగలు ఖమ్మం ఫేవలియన్ గ్రౌండ్కి చేరుకున్నారు. అక్కడ నుండి డప్పు వాయిద్యాలతో... రకరకాల విన్యాసాలతో డప్పు మహా ర్యాలీ జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, ఎమ్మెస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, మంద గోపాలరావు, చింతిరాల రాజేష్, నాగభూషణం, బెల్లంకొండ రవి,తోళ్ళ సురేష్, కంచర్ల మోహన్, కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెల్లి నాగేశ్వరరావు, సూర్య పెల్లి, వెంకటరత్నం మాదాసు వెంకన్న, గోవిందా సురేష్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి, ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్, రామారావు, కోట కోటి, డేవిడ్, గద్దల రమేష్, కత్తుల శ్రీను, వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్, నాగరాజు, శేఖర్, వెంకన్న, చిలుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు చిత్రపటానికి పాలాభిషేకం

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**

50 పడకల ఆసుపత్రి ఎర్రు పాలెం మండల ప్రజల చిరు కాల కోరిక నెరవేర్చడం తో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయ కులు బుధవారం పాలాభిషేకం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ రూ 22 కోట్ల హెల్త్ సెంటర్ అత్యధిక వైద్య సేవలు స్పెషలైజేషన్ 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయటం మన అదృష్టమని అన్నారు. ఎన్నో ఏళ్ళు వైద్య సమస్యలకు పరిష్కారం అయిందని అన్నారు. ఖమ్మం.. విజయవాడ వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడ్డారని దీంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అయిందని అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషి ఫలితంతో ఎర్రుపాలెంలో ప్రజా ప్రభుత్వ వైద్య శాల మంజూరు అయిందని అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో నియోజకవర్గంలో వేల కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు .స్పెషలిస్ట్ స్థాయి డాక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటా కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య,మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, షేక్ ఇస్మాయిల్,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి బాబురావు,యన్నం పిచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ దేవరకొండ శిరీష,మాజీ సర్పంచి మొగిలి అప్పారావు, నాయకులు పంబి.శివ, నంద్రు జనార్ధన్, షేక్. సాబాషా,పసుపులేటి వెంకటనారాయణ,పెద్ద మళ్ళ రాంబాబు, వెంకటరత్నం, నాగభూషణం, ఆటో శీను,బుర్ర నారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### -క్షయ రహిత సమాజమే లక్ష్యం

### - జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. వరికూటి సుబ్బారావు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



క్షయ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక శాంతి నిలయంలోని దివ్యాంగులకు డా. సుబ్బారావు సొంత ఖర్చులతో క్షయ వ్యాధి మోంటాక్స్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షయ వ్యాధి నివారణకై అవగాహన కలిగి ఉండాల్సిన బాధ్యత అంధ్రపైనా ఉందన్నారు. పోషకాహార లోపం, యాది నివారణ శక్తి లోపం కారణంగా టీబీ వ్యాధి వ్యాప్తి జరుగుతుందన్నారు. క్షయ వ్యాధికి కారణమైన బాక్టీరియాను 1882 సంవత్సరంలో రాబర్ట్ కాక్ శాస్త్రవేత్త కనుగొన్నారన్నారు. క్షయ వ్యాధి లక్షణాలైనా దగ్గు, రెండు వారాలపాటు జ్వరం, బరువు తగ్గటం, నోటి నుండి రక్తం కారడం వంటివి జరిగితే తక్షణం వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరు నెలలపాటు మందులు వాడడం వల్ల వ్యాధిని నియంత్రవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. స్రవంతి, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ అల్ఫీ, సూపర్వైజర్ విజయ్ కుమార్, ట్రీట్మెంట్ సూపర్వైజర్ సందీప్, ల్యాబ్ సూపర్వైజర్ శివ, ల్యాబ్ టెక్నీషియన్ లు అజర్, యాకుబ్, ఆశా కార్యకర్తలు విజయ, దుర్గ పాల్గొన్నారు.

## జాలముడి ప్రాజెక్టును సందర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ కమల రాజు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మండలం పరిధిలోని జాలిముడి ప్రాజెక్టును జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు బుధవారం పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, రైతులతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ప్రాజెక్టు పిల్లరు కృంగిపోయిందని, ప్రాజెక్టు కాలువలు కొట్టుకుపోతే రైతులు ప్లాస్టిక్ పైపులు వేసుకొని నీళ్లు నడుపుకోవాల్సిన దుస్థితి రైతులకు వచ్చిందని కోట్ల రూపాయల ఖర్చుపెట్టిన రైతు కష్టాలు తీరలేదని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,పార్టీ మండల మధిర టౌన్ సెక్రటరీలు బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరావు మాజీ సర్పంచ్లు మార్త నరసింహారావు కనకుపూడి పెద్ద బుచ్చయ్య మాజీ రైతు సమన్వయ సమితి చావా వేణు బాబు మాజీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కటికల



సత్యనారాయణ రెడ్డి కర్నాటి శ్రీనివాస రావు,బొగ్గుల వీరారెడ్డి కోన నరేందర్ రెడ్డి ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, జీడిమెట్ల కృష్ణ ఐలూరి వీరారెడ్డి ఐలూరి నర్సిరెడ్డి నాగులవంచ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ పోరాటంతో ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు న్యాయం

### -పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్,:**



ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఇల్లు కూలగొట్టుకుని ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి మంజూరు కి అవకాశం కల్పించాలని సిపిఎం పార్టీ ఆరెంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు లబ్ధిదా రులతో ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించిన ఖమ్మం రూరల్ ఎంపీడీవో కుమార్ స్పందించి బుధవారం రోజు జలగం నగర్ ఎంపీడీవో కార్యాలయానికి పిలిపించి ఆరెంపుల గ్రామంలో అర్హత పత్రాలు ఇచ్చి ఇండ్లు కూలగొట్టుకున్న వారందరికీ న్యాయం చేస్తామని మిగతా వారిని కూడా లబ్ధిదారులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భ ంగా సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లా డుతూ సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వ ర్యంలో గ్రామంలో గుర్తించిన 157 మం దికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అ య్యేంత వరకు తమ పోరాటం కొనసాగు తుందని ఈ సందర్భంగా లబ్ధిదారులకు భరోసాను కల్పించారు. ఈ పోరాటంలో ప్రింటు మీడియా విలేకరులు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సహకారానికి ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో కుమారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ ంలో కొప్పుల రాజేశ్వరి చిర్రాజ్యం కొప్పుల ఆనంద్ చిర్ర గోపి పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో నలుగురు గైర్హాజర్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధ వారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 206 మంది విద్యా ర్థులకు గాను 202 మంది విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యా ర్థులు గైర్హాజర్ అయ్యారు. పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వార్డ్ సిహెచ్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎస్ఐ మధు బాబు లు సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ నళిని శ్రీ ఉన్నారు.

## డాక్టర్ లక్కినేని రఘు కి ఏఐసీసీ నాయకుల పరామర్శ

**కల్లూరు మార్చి 5 ( సూర్య న్యూస్):**



కల్లూరు మాజీ సర్పంచ్, మాజీ జడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘుని ఏఐసీసీ క్రైస్తవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఎన్.ఆర్ కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులు ఆయన స్వగృహంలో ప్రమర్శించారు. ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకొని తమ నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘును బుధవారం క్రైస్తవ సంఘ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా సేవలో యధావిధిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన అనేక క్రైస్తవ కార్యక్రమాలలో వారు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందం ర్భంగా క్రైస్తవ సంఘ రాష్ట్ర నాయకులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ ఆధ్వర్యంలో ఎ సి సి మండల కమిటీ అధ్యక్షులు షాలువాలతో ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జిల్లా కమిటీ ప్రధాన కార్య దర్శి బ్రదర్ ధర్నాసి బాలరాజు, మండల అధ్యక్షులు పాస్టర్ పి ఎబినే జర్, ఉపాధ్యక్షులు పాస్టర్ పి దయాకర్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఎం జాన్ పరంజ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాస్టర్ ఆధురి రాజశేఖర్, కోశాధికారి స్టీఫెన్ పాల్ తదితర పాస్టర్లతో పాటుగా బంజారా నాయకు లు టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోతు కృష్ణ పాల్గొన్నారు

## రాయల వర్ధంతి సభకు వేలాదిగా తరలి రండి

### - ఏ వెంకన్న వెల్లడి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 5 :**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాయల సుభాష్ చంద్రబోస్ ( రవన్న) 9వ వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఏ వెంకన్న గారు మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తారీఖున రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న )తొమ్మిదవ వర్ధంతి ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విప్లవ సానుభూతిపరులు, ప్రజలు, కార్మికులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు కె పుల్లారావు, మాస్ లైన్ పార్టీ కల్లూరు డివిజన్ నాయకులు జె మాల్యాద్రి, ప్రగశీల మహిళా సంఘం నాయకులు జె పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభను విజయవంతం చేయండి

### -పోస్టర్ ఆవిష్కరణ, -సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఈనెల9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు మిత అతివాదాలకు వ్యతిరేకంగా ప్రజాపందకే పోరుసలిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీను డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఆమర్లపూడి శరత్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో విప్లవద్యమ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆ తర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపుగా రెండున్నర దశాబ్దాలు కోపైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని కేంద్ర కమిటీ నాయకుడుగా ఉన్నాడని ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దకాలం పునాదులు వేస్తూ తీవ్ర కొనసాగించాడని నాడు పార్టీ తనకప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళ రక్షణకు వాటిని నిలబెట్టుటకు శృతి దాడులను ఎదుర్కొనే దళాలను ఉద్యమాన్ని నిలబెట్టడానికి తన జీవితానంత రంగరించి కృషి చేశాడని వారు అన్నారు అలానే మైదాన ప్రాంత ఉద్యమ అండదండ లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రమైన కృషి చనిపోయాడని వారు 1969 డిగ్రీ ను వదిలేసి ఎస్ఎఫ్ లో కామ్రేడ్ బస్సులు వెంకటేశ్వరావుతో పనిచేస్తూ ఆ తర్వాత 1970 -72 ప్రాంత నాటికి రహస్య జీవితంలోకి వెళ్లిపోయాడని 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురే అమృత అయ్యారని వారు తెలిపారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డీవీకే వివి గార్ల నాయకత్వంలో అతివాద అవకాశవాద పందాకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని సరైన ప్రజాపంతా కోసం విప్లవ ఉద్యమాన్ని సరైన దశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రావన్న దృఢంగా నిలబడ్డారని వారు తెలిపారు. ఖమ్మంలో జరుగు 9వ వర్ధంతి సందర్భంగా ఫాసిజం వర్గ వైరుధ్యాలు అనే అంశంపై విద్య పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు రమేష్ పట్నాయక్ గారు, మను స్మృతి-మార్కెట్ సంస్కృతి అనే అంశం మీద సీనియర్ సంపాదకులు ప్రముఖ రచయిత కేస్ సతీష్ చంద్ర గారు, రవన్న జీవితం సైదాంతిక కృషి సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచంద్ర గారు బోధిస్తారని వారు తెలిపారు. 9న ఖమ్మం లో జరుగు వర్ధంతి సభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తాటి రాజు, నాయకులు బొజ్జ విశ్వనాథం, చెన్నారావు, కొత్తపల్లి పున్నయ్య, పాలకొల్లు సత్యం, వెంకటేశ్వరరావు, పాలకొల్లు విశ్వనాథం, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రారంభం..

### -మధిర లో మొత్తం నాలుగు సెంటర్లు లలో పరీక్షల నిర్వహణ

### - ఎగ్జామ్ ప్రారంభమైన 5 నిమిషాల వరకు 'కేంద్రం'లోకి అనుమతి

### - అర్ధగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు





**మధిర సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అధికారులు పరీక్ష నిర్వహించారు.ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులు ఐదు నిమిషాలు ఆలస్యంగా చేరు కున్నా.. పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. అయితే, విద్యార్థులు అర్ధ గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. మధిర మండల వ్యాప్తంగా మొత్తం 4 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు.ఈ కేంద్రా ల్లోని సమస్యాత్మాక కేంద్రాలను గుర్తించి అక్కడ పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 228 కి గాను 221 మంది హాజరు కాగా 7 మంది గైర్హాజరయ్యారు.శ్రీనిధి జూనియర్ కళాశాలలో213 కి గాను 205 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారు మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 256 మందికి గాను 235 హాజరు కాగా 21 గైర్హాజర్, సుశీల జూనియర్ కళాశాలలో 268 కి గాను 264 మంది హాజరు కాగా 4 మంది గైర్హాజరయ్యారు.మొత్తం విద్యార్థులు 956 గాను 916 మంది పరీక్షలకు హాజరు కాగా 40మంది విద్యార్థులు పరీక్షలకు కైరాజరైనట్లు అధికారులు తెలిపారు.గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభంకానున్నాయి. తెల ంగాణ రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయా య్యి. పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 5 నుంచి 22వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించారు.

## డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు

**కల్లూరు మార్చి5(సూర్య న్యూస్)**



G.NAVYA, BSC (BZC)
H.T.NO:131233005
9.01 SGPA



R UMARANI, BSC (MCCS)
H.T.NO: 131234008
8.67 SGPA



SK RAFI PASHA
B.COM (CA)
H.T.NO:131232024
7.61 SGPA

కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి, మూడు,ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల, కల్లూరు విద్యార్థిని విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో ఓ గ్రేడ్ సాధిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు పొందుతూ విజయ ఢంకా మ్రోగించారని తెలియజేస్తూ డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బీఎస్సీ (బీ జెడ్ సి) గ్రూప్ లో జి. నవ్య 9.01 యూనివర్సిటీ ర్యాంక్, ఎం. గౌతమి 8.85, బిఎస్సీ (యంసిసిఎస్) గ్రూప్ లో ఆర్. ఉమారాణి 8.67, బీకాం( సి ఎ) గ్రూప్ లో ఎస్కె .రఫీ పాషా 7.61, పి. శివశంకర్ 7.35 , బి ఏ (హెచ్ ఈ పి )గ్రూప్ లో ఎండి అఫ్రా 8.51 యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ కల్లూరు సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు , ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామల ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. నాగేశ్వరరావు మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ

**-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంగా మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ**
**- ఫెవిలియన్ గ్రౌండ్ నుండి.... జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన మహా ర్యాలీ....**
**-డప్పు మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సభ**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఎస్సీ వర్గీకరణ చేసే వరకు అప్రమత్తంగా ఉందాం అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి అన్ని విషయాలను వివరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎం ఎస్ స్పీ మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ అధ్యక్షతనఫెవిలియన్ గ్రౌండ్ నుండి.... జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన మహా ర్యాలీ.... కొనసాగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ గారు అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఎ బి సి డి లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎమ్మెల్యే లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా




అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, మంద గోపాలరావు, చింతిరాల ,నాగభూషణం, గోవిందా సురేష్, పోలే పొంగు రాంగోపాల్,ఆరెంపుల లెనిన్ ,బెల్లంకొండ రవి,తోళ్ళ సురేష్, కంచర్ల మోహన్, కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెళ్లి నాగేశ్వరరావు, సూర్య పెళ్లి, వెంకటరత్నం మాదాసు వెంకన్న, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి, ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్, రామారావు, కోట కోటి, డేవిడ్, గద్దల రమేష్, కత్తుల శ్రీను, వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్, నాగరాజు, శేఖర్, వెంకన్న, చిలుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారుఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు,

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు చిత్రపటానికి పాలాభిషేకం

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**



50 పడకల ఆసుపత్రి ఎర్రుపాలెం మండల ప్రజల చిరుకాల కోరిక నెరవేర్చుడం తో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాలాభిషేకం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ రూ 22 కోట్ల హెల్త్ సెంటర్ అత్యధిక వైద్య సేవలు స్పెషలైజేషన్ 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయటం మన అదృష్టమని అన్నారు. ఎన్నో ఏళ్ళు వైద్య సమస్యలకు పరిష్కారం అయిందని అన్నారు. ఖమ్మం.. విజయవాడ వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడ్డారని దీంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అయిందని అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషి ఫలితంతో ఎర్రుపాలెంలో ప్రజా ప్రభుత్వ వైద్య శాల మంజూరు అయిందని అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో నియోజకవర్గంలో వేల కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు .స్పెషలిస్ట్ స్థాయి డాక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటా కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య,మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, షేక్ ఇస్మాయిల్,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి బాబురావు,యన్నం పిచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ దేవరకొండ శిరీష,మాజీ సర్పంచి మొగిలి అప్పారావు, నాయకులు పంబి.శివ, నండ్రు జనార్ధన్, షేక్. సాబాషా,పసుపులేటి వెంకటనారాయణ,పెద్ద మళ్ళ రాంబాబు, వెంకటరత్నం, నాగభూషణం, ఆటో శీను,బుర్ర నారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నెలాఖరు లోపు పీఎం శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీ ప్రతిపాదించిన పనులు పూర్తి చేయాలి.....

**-అదనపు కలెక్టర్ డా. శ్రీజ**
**-పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాకు వచ్చిన నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద వచ్చిన నిధులు వినియోగిస్తూ పిల్లలకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో వినియోగించిన నిధులకు సంబంధించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. మనకు అందిన నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తేనే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేసిన ప్రతి పనికి ఎంబి రికార్డులను తయారుచేసి బిల్లుల చెల్లింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఇఓ సోమశేఖర శర్మ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, జి.సి.డి.ఓ. తులసి, ఎం.ఈ.ఓలు, ఈ.ఈలు, పి.ఎం. శ్రీ పాఠశాలల హెచ్.ఎం.లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవం సందర్భంగా జమలాపురంలో ప్రత్యేక హొమములు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**



వకుళామాత స్టేడియం (శ్రీవారి కళ్యాణ మండపం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఏర్పాటుచేసిన యాగ శాల యందు దాత తుళ్లూరు కోటేశ్వర రావు నిర్మల కుమారి దంపతుల ఆధ్వర్యంలో హొమములు ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన వేద పండితులు జూనూతల త్రివేది శర్మ బ్రహ్మోత్సవంలో అర్చకులు ఘనంగా యాగశాల యందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాతక్కాల పూజలు ఆవాహన వాస్తు పురుష క్షేత్రపాలక యోగిని సర్వతో భద్ర అలివేలు మంగ పద్మావతి స్వామివారి ఉత్సవ మూర్తులకు అర్చనలు వైభవపీతంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు స్నాపన కార్యక్రమం మధ్యానిక కాల అర్చనలు ఘనంగా నిర్వహించారు. నీరాజనం మంత్ర పుష్ప తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 లకు జలాధి వాసం అనగా ఉత్సవ మూర్తులకు నీటితో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.వకుళామాత స్టేడియం నిర్మాణ దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు,నిర్మల కుమారి దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో యజ్ఞశాల యందు పూజలు నిర్వహిస్తూ ఇలాంటి కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ కూడా పాల్గొనాలని వారి స్వహస్తాలతో ఉత్సవమూర్తులకు శ్రీ అలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి జలాభిషేకం గ్రామస్తులందరూ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గ్రామస్తులు వందలాదిగా పాల్గొన్నారు.

## ప్రారంభమైన తపస్కాల ఉపవాస దీక్షలు

**- ఇప్పుడైనను మీరు పూర్ణ హృదయంతో నా చెంతకు మరలి రండి, - విచారణ గురువులు రెవ. ఫా. సురేష్.**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 5 :**



ఇప్పుడైనను మీరు పూర్ణ హృద యముతో నా చెంతకు మరలి రండి అని ఏసుప్రభు పిలుచు న్నారని కల్లూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ జోషి అన్నారు. బుధవారం కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చిలో తపస్కాల ఉపవాస దీక్షలు విభూది బుధవారం తో మొదలుకొని 40 రోజుల పాటు ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు అత్యంత భక్తిశ్రద్ధలతో కలిగిన 40 రోజుల శ్రమ దినాలలో ఆనాడు యేసుక్రీస్తు నేర్పిన పశ్చాత్తాపము, ఉపవాసం, పరివర్తన, ప్రార్ధన,త్యాగం, దానధర్మాలతో నూతన జీవితాన్ని హృదయ పరివర్తనతో 40 రోజుల పాటు ఉపవాస దీక్షలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఏసుప్రభు నేర్పిన ప్రార్థనలో నిమగ్నమై ఉండాలని, కోపతాపాలు, నోటి దురుసు, పాప విమోచనానికి తపస్ కాలంలో ఉపవాస దీక్షలు చేపట్టటం పాల్గొనటం దేవుని ఆరాధించడం ప్రేమ దయ గుణాలతో మెలగాలని ఆయన భక్తులకు పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం చ ర్చి సిస్టర్లు, మరియదళం, కమిటీ సభ్యులు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షలకు 24 మంది గైర్హాజరు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మార్చి7)మండల కేంద్రంలోని ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు కారేపల్లి లోని రెండు పరీక్ష కేంద్రాలలో 462 మందికి 438 మంది హాజరైనారు. 24 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపర్నిటెండెంట్లు ఎం.వనిత, మురళి లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వారు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం చేస్తుంది.. భూక్య వీరభద్ర

**-ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.. సిపిఎం మండల కమిటీ**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మార్చి7)మండల కేంద్రంలోని సిపిఎం ఒక సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు,ప్రభుత్వాలు ఇచ్చిన అమలుకై ప్రజలను చైతన్యపరిచి సిపిఎం పోరాడుతుందని వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు.బుధవారం సిపిఎం సింగరేణి మండల కమిటీ సమావేశం రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చాయని అమలు చేయడంలో మాత్రం అలసత్వం నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ముఖ్య వీరభద్ర విమర్శించారు.నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు,రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తామని, కనీస మద్దతు ధర చట్టం వంటివి ఎన్నో హామీలను ఇచ్చి మరిచారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు,420 హామీల అమలు నత్తనడకన సాగుతున్నదని అమలులో అనేక నిబంధనలు పెట్టి రైతు రుణమాఫీ రైతు భరోసా గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు 2500 సహకారం వంటివి ఏవి అనేక నిబంధనలు పెట్టి అమలు చేయకుండా చేసే ప్రయత్నం జరుగుతున్నదని,దీని కారణంగా లబ్ధిదారులు నష్టపోతున్నారని దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూల్యాండ్ చెల్లించుకుంటుందని విమర్శించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజలను చైతన్య పరిచి పోరాడుతుందని సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ప్రజలు సమరశీల పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండ బోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర,మండల నాయకులు కొండబోయిన ఉమావతి,వల్లభనేని మురళి,సురభాగ ధనమ్మ,కేశగాని ఉపేందర్,బానోత్ కిషన్,ధరావత్ వినోద్ పాల్గొన్నారు.

# ముచ్చర్ల నుండి కామేపల్లి సబ్ స్టేషన్‌కు ఇంటర్నల్ లింక్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



, ముచ్చెర్ల సబ్ స్టేషన్ నుంచి కామేపల్లి సబ్ స్టేషన్ కు మధ్య 33kv ఇంటర్ లింక్ లైన్ ను గౌరవ ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ E శ్రీనివాస చారి గారు ప్రారంభించినారు, ఈ లైన్ తో ముచ్చెర్ల సబ్ స్టేషన్ కు మరియు కామేపల్లి సబ్ స్టేషన్ కు ఆల్టర్నేట్ సప్లై అందించినారు. ఎలాంటి అవంతరాలు వచ్చిన, ఈ లైన్ తో ఒక సబ్ స్టేషన్ నుంచి ఇంకొక సబ్ స్టేషన్ కు పవర్ తీసుకొనే వెసులుబాటు కలిగింది. కార్యక్రమం లో గౌరవ ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ E శ్రీనివాస చారి గారు, డి ఈ లు ఎన్ రామారావు గారు, హీరాలాల్ గారు, ఏ డి ఈ లు వైవీ ఆనంద్ కుమార్ గారు, ఏ కల్యాణ చక్రవర్తి గారు, ఏ ఈ ఎన్ శ్రీనివాసులు గారు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం

**-జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కృషి**

**-10న ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రారంభం**

**-పదవులకు రాజీనామా చేశాకే కొత్త వారి చేరిక**

**-సొసైటీ శ్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం**

**-ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కోసం ఒంటరిగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల పదో తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అవుతుందని, యూట్యూబర్లు మినహా ఆర్ ఎన్ ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలవారికి, అక్రిడిటేషన్ కార్డు లేకున్నా సీనియారిటీ ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టులకు సంఘం సభ్యత్వం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇంఛార్జి రాజశేఖర్ తెలిపారు. ఇతర యూనియన్ల నుండి చేరేవారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి రావాలన్నారు. ఎవరికీ ముందుగా పదవుల హామీ ఉండదన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం రోజు రాష్ట్ర నాయకత్వం హాజరు అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని మండలాల్లో కూడా విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులు అందరూ శక్తి మేరకు పని చేయాలన్నారు. ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఫెడరేషన్ తరపున ఒంటరిగానే కృషి చేయాలని నిర్ణయించారు. ఇకపై స్థంభాద్రి సొసైటీ తరపున కానీ, ఇతర యూనియన్లతో కలిసి పోకూడదని నిర్ణయించారు. సొసైటీలో సంఘం తరపున ఉన్న పదవులను వదులుకోవాలని తీర్మానం చేశారు. ఉమ్మడి ఉద్యమాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సందర్భాల్లో మాత్రమే అన్ని యూనియన్ల తో కలిసి పనిచేయాలని నిర్ణయం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు తేనె వెంకటేశ్వర్లు, చీనేని బాలకృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, మోహన్ రావు, నాగుల్ మీరా, బంకా వెంకటేశ్, వీసారపు అంజయ్య, బోయినపల్లి అంజయ్య, విష్ణు, కందికొండ శ్రీనివాసరావు, నారాయణ, శివారెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ కిట్ పంపిణీ





**వైరాసూర్యమేజర్ న్యూస్**:- వైరా మండలం కనకగిరి సిరిపురం ఉన్నత పాఠశాల నందు సిరిపురం గ్రామ వాస్తవ్యులు (గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్న షేక్ లతీఫ్ ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు అందజేశారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన స్పెక్టర్ వరప్రసాదును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మరియు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లతీఫ్ బాయ్ మాట్లాడుతూ కే.జి. సిరిపురం గర్భిణీ స్త్రీలకు ఉచితంగా 24 గంటలు ఆటో సర్వీస్ అందుబాటులో ఉంటుందనిఆయన తెలిపారు.

# వీధి కుక్కల స్వైర విహారం..!

**-ఐదుగురు పై దాడి.. తీవ్ర గాయాలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





వీధి కుక్కల సైర్య విహారం చేసి... తీవ్రంగా గాయపరిచిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో బుధవారం వీధి కుక్కలు హల్చల్ చేశాయి. కనిపించిన ప్రతీ వారిని వెంటపడి తీవ్రంగా దాడి చేశాయి.గ్రామానికి చెందిన పిట్టల మరియన్న (35), శ్రీను (45),చెక్కల నాగార్జున (34), ఉమామహేశ్వరీ (20), కృష్ణవేణి (30) లు తమ వీధిలో బయటకు వెళ్తుండగా.. వీధి కుక్కలు హల్చల్ చేశాయి.కనిపించిన వారి పై దాడులు చేసి గాయపరిచాయి. మనుషుల పై దాడి చేస్తుండటంతో పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున కుక్కల పై దాడి చేసి తరిమికొట్టారు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన వారికి తీవ్రంగా రక్తస్రావం కావటంతో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో కుక్కల బెడదతో బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. పంచాయతీ అధికారం నిర్లక్ష్యం వీడి ఇప్పటికైనా కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు.

# పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**-జిల్లా లో రూ.2 కోట్ల డిమాండ్ ను వసూలు చేయాల్సిందే**

**-ఇప్పటి వరకు 62 శాతం వసూలు చేసిన సిబ్బందికి అభినందనలు**

**-28 నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాల్సిందే, -జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో పన్నుల వసూళ్లలో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) పి.ఆశాలత హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నేలకొండపల్లి,కూసుమంచి మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. పంచాయతీల వారీగా పన్నుల వసూళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లా లోని అన్ని పంచాయతీలకు సంబంధించి రూ.2 - కోట్ల డిమాండ్ ఉన్నట్లు తెలిపారు.కాగా ఇప్పటి వరకు 62 శాతం వరకు వసూలు చేసినట్లు తెలిపారు.ఇటీవల పంచాయతీ కార్యదర్శులు వివిధ సర్వేలలో బిజీగా ఉన్నప్పటికీ గత ఏడాది కంటే ఏడాది వసూలు బాగానే చేశారని వారిని అభినందించారు. అదేవిధంగా మార్చ్ 28 నాటికి పంచాయతీ నూరు శాతం వసూలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. పనులు వసూళ్లలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే మాత్రం షాప్ కాల్స్ నోటీసులు మెమోలు ఇవ్వవలసి వస్తుందని హెచ్చరిం చారు.జిల్లాలో పన్నుల వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి రివ్యూ సమావేశాలు ఏర్పాటు చేసిన తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో డీఎల్పీఓ రాంబాబు, ఎంపీడీవో ఎం ఎర్రయ్య నేలకొండపల్లి కూసుమంచి మండలాల పంచాయతీ అధికారులు సిహెచ్ శివ,రామచంద్రరావు, వివిధ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** ఏజెన్సీ ప్రాంతంలోని యువతను క్రీడలలో ప్రోత్సహించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ అన్నారు. బుధవారం చర్ల పోలీసులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లోని క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఓఎస్డి పరితోష్ పంకజ్, భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్‌లు టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సిఐ రాజు వర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువతలో ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మండల స్థాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో యువత రకరకాల కారణాలతో చదువును మధ్యలో ఆపివేసి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని వారు చదువును కొనసాగించి ఉన్నత స్థాయికి చేరుకొని తమ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి దేశానికి పేరు తెచ్చిన భద్రాచలానికి చెందిన గొంగడి త్రిషను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచినా ఓడినా ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తితో ఉండాలన్నారు. చర్ల సిఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ ల కృషితో ఈ టోర్నమెంట్ కు చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ధర్మారం, ఊట్లపల్లి, జెరిపల్లి గ్రామాలకు చెందిన టీములు కూడా రావడం సంతోషదాయకమన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఆయా గ్రామాలలో ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధిని చూసి యువత చదువు వైపు, క్రీడల వైపు అడుగులు వేస్తున్నారన్నారు. వారు అన్నట్లుగానే టోర్నమెంటులో ఊట్లపల్లి కి చెందిన టీములోని క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరిచారు. మూడు రోజులపాటు జరగనున్న టోర్నమెంటులో మొత్తం 49 జట్లు పాల్గొననున్నాయి. తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని మారుమూల గ్రామాలకు చెందిన యువకులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచడం విశేషం. ఏజెన్సీ ప్రాంతంలోని యువకుల క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్న పోలీస్ శాఖ వారికి మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి





**విద్యార్థుల పర్యవేక్షణ పూర్తిగా ఉపాధ్యాయులదే**

**వచ్చే విద్యా సంవత్సరానికి డైనింగ్ హాల్ ఏర్పాటు చేస్తా**

**నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి**

**శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా విద్యార్థులతో కలిసి తిని పరిశీలించారు. పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా.. మెనూ ఎలా వడ్డిస్తున్నారు అని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్సి, కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నారు అందులో భాగంగా విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనంతోపాటు, వారికి కావాల్సిన వసతులను సమకూర్చడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఇటీవల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సిమెంట్ తో గ్రౌండ్ ఫ్లోర్, సిసి రోడ్లు, విద్యాలయం మరమ్మత్తుల నిమిత్తం రూ 48 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు భోజనశాలతో పాటు, బెడ్స్, కావాలని కోరడం జరిగిందని ఇవి కూడా వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయిస్తాన న్నారు. అలాగే కస్తూర్బా గాంధీ విద్యాలయం నుంచి రెవెన్యూ ఆఫీస్ వరకు సిసి రోడ్డు నిర్మాణం, కరెంటు పోల్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులు చేపడుతున్న గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదిక నిధులు మందూరు చేయడం జరుగుతుందన్నారు. దీనికి దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు చదువులు బోధించాలన్నారు. విద్యార్థుల విషయంలో ఎవరు అశ్రద్ధ వహించిన ఉపేక్షించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎంఈఓ ఎస్ సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ కవిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, ఇంజం అప్పారావు, బడుగు శంకర్, బుంగ శ్రీను, ఇమ్రాన్, వసీం, పుల్లయ్య, జిల్లా బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వై శివ, మునగాల వెంకటేశ్వరరావు, కీసరి భద్రయ్య, పాల్గొన్నారు.



# టేకులపల్లిలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారము ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్ష కేంద్రం నిర్వాహకులు బసవమ్మ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరము తెలుగు పరీక్షకు సంబంధించిన 63 మంది విద్యార్థులకుగాను ముగ్గురు గైర్హాజర్ కాగా, 60 మంది విద్యార్థులు హాజరైనట్లు, హిందీ పరీక్షకు 45 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజరు కాగా, 44 మంది విద్యార్థులు హాజరైనట్లు, స్కాన్ స్టిక్ పరీక్షకు ఇద్దరు విద్యార్థులు హాజరైనట్లు, మొత్తం 110 మంది విద్యార్థులకు106 విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కలెక్టర్‌ను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య సభ్యులు**



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఈనెల 11 న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వివోఏ పద్మ తెలిపారు. దీనిలో భాగంగా ఈ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఆహ్వానం అందజేసారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత, ఉమా దేవి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

**పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు**





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) -** ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు మీడియం ఒకేషనల్ జి.ఎఫ్.సి పరిక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షా కేంద్రంలో చంద్రుగొండ కేజీబీవీ కళాశాల విద్యార్థులు, అన్నపురెడ్డిపల్లి మండలంలోని సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని చెందిన విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. 241 మంది విద్యార్థులకు గాను 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ భారీ బందోబస్తు నిర్వహించారు. ఎగ్జామ్ నిర్వాణ సూపర్డెంట్ వి కవిత, పరీక్షలను పర్యవేక్షించారు. ఎగ్జామ్స్ సెంటర్ ను తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, పరిశీలించారు.

# ఎంఆర్ పిఎస్ ఆత్మగౌరవ మహా ప్రదర్శన



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలుమేరకు ఆత్మగౌరవ మహా ప్రదర్శనను పట్టణపరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఎంఆర్ పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఇసనపల్లి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం డప్పులతో మహా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సమీషా అత్తర్ నివేదికలో లోపాలు సవరించాలని, మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకి చోటు కల్పించాలని, వర్గీకరణ మూడు గ్రూపులు కాకుండా నాలుగు ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు దేపంగి రమణయ్య మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు దాసరి సారథి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు వంగూరి రామ్మూర్తి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ చెంగల్ గురునాథం మాదిగ, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రాజా మాదిగ, భద్రాచలం ఇంచార్జ్ గంగపురి శీను,మండల అధ్యక్షుడు సమ్మక్క, సూర్యవాణి, లతా, సుహాసిని, కొప్పుల తిరుపతి, ఈశ్వరయ్య, సలిగంటి బాబన్న,మిరియాల వెంకటేశ్వర్లు, హుస్సేన్, కొంకటి కృష్ణ, యాకన్న, పూలు కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 6, మార్చి 2025

# రాయల చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదంచేయండి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 11న ఖమ్మంలో జరిగే న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిరాయల. సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9 వ వర్ధంతి సభ ను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు బుధవారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలో న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఎట్టి. నరసింహారావు అధ్యక్షతన జిల్లా నాయకులు కల్తి. వెంకటేశ్వర్లు, భూక్య హర్ష్య మాట్లాడుతూ రవన్న పోరాట పంధా ను నిర్మాణాన్ని ఎజెండా గా మన ముందుకు తీసుకువెళ్లాడంలో కీలక భూమిక పోషించి, ఉప్పెన లా ఎగిసే పోరాటాల్లో, విద్యార్థులను, యువకులను అగ్ర భాగాన నిలిపిన వ్యక్తి అన్నారు. చారుమజుందార్ రాజకీయాలతో ప్రభావితమై, తన డిగ్రీ మూడువ సంవత్సరం చదువుని వదిలేసి, అజ్ఞాత జీవితం చేపట్టి , అప్పటి నుండి 2016 మార్చి 9 న తను తుది శ్వాస వదిలే వరకు, 47 సంవత్సరాలు కఠిన రహస్య జీవితాన్ని, కొనసాగించాడన్నారు. ఈనెల 11 న ఖమ్మం పట్టణంలో జరిగే 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల నాయకులు ఎట్టి నరసింహారావు, భూక్య నర్సింగ్, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, పూనెం సమ్మయ్య, మేకల వినోద్, బోడ మంచా, మంగీలాల్,కిర్య, బాలు, శంకర్, రామస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పగిడిద్దరాజు జాతర



**గుండాల, సూర్య (మేజర న్యూస్)–** దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఆదివాసి జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. 3 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. పగిడిద్దరాజు అర్రెమ్ వంశీయుడు కావడంతో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చుపటేల్ ఆధ్వర్యంలో ఈసారి జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పగిడిద్దరాజును గుట్ట నుండి తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేడు నిండు జాతర జరగనుండగా వనం నుండి జనంలోకి ఆదివాసి సాంప్రదాయాలతో పగిడిద్దరాజును తీసుకువచ్చి గద్దెలపై ఘనంగా ప్రతిష్టిస్తారు. ఈ జాతర సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను జాతర నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇర్ప శ్రీనివాస్



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** కష్టం వచ్చినా నష్టం వచ్చినా కడవరకు కాంగ్రెస్ పార్టీ జెండాను వీడేది లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఆ పార్టీనే నమ్ముకొని పార్టీ జెండానే తన ఎజెండాగా మార్చుకున్న గిరిజన నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా తగిన గౌరవం ఇచ్చింది. బుధవారం చర్ల మండలానికి చెందిన ఇర్పా శ్రీనివాస్ ను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. చర్ల మండలం సి కత్తిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిపి పల్లికి చెందిన ఇర్ప శ్రీనివాస్ ఆది నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా జనం మెచ్చిన నాయకుడిగా పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని కాలంలో ఇతర రాజకీయ పార్టీలు తమ పార్టీలోకి రమ్మని ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా కాంగ్రెస్ జెండాను వదిలేది లేదని ఖరాఖండిగా చెప్పారు. ఆయన నిబద్ధతను గుర్తించిన అధిష్టానం శ్రీనివాస్ కు చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టి పార్టీ పట్ల నిబద్ధతను, విధేయతను చూపినవారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పకనే చెప్పారు. ఇర్ప శ్రీనివాస్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల చర్ల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను విజయవంతం చేయండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) :** ప్రతిఘటన పోరాట రథసారథి సిపిఎంఎల్ (న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగి అమరత్వం పొందిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభను ఈ నెల 11వ తేదీన ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్టు సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు ముక్తి సత్యం, కోరం సీతారాములు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సభ విజయవంతం కై గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవన్న సారథ్యంలో విప్లవాలు బలోపేతంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు ముందుండి నడిపారని రవన్న అమరత్వం పొంది 9 సంవత్సరాలు అయిందని రవన్న వర్ధంతి సభలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం కృష్ణ, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, అశోక్, ఈసం మంగయ్య, బానోతు లాలు పాల్గొన్నారు.

# పది పరీక్షలు..ఆకాశవాణిలో సబ్జెక్టుల వారీగా విశ్లేషణ



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** ఆకాశవాణి, కొత్తగూడెం కేంద్రం 100.1 మెగా హెడ్జ్ పై టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం సబ్జెక్ట్ నిపుణులతో సబ్జెక్ట్ వారీగా పేపర్ విశ్లేషణను ప్రసారం చేస్తుందని ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం స్టేషన్ ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రసారం చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా, ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం పరీక్షలలో మెలుకువలు తెలియజేస్తూ విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించడానికి, సబ్జెక్టుల వారీగా పేపర్ విశ్లేషణను ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. పరీక్షల తేదీల్లో ఉదయం 10 గంటల నుండి ఆరోజు సబ్జెక్టులకు సంబంధించి విశ్లేషకులతో పరిచయ కార్యక్రమాన్ని ప్రసారం చేయనున్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లి, దండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని కోరారు. ఈనెల 6,7వ తేదీల్లో అదేవిధంగా 10,11,12,13,15 తేదీల్లో ఉదయం 10 గంటలకు ప్రసారం అవుతుందని తెలిపారు.

# భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోషియేషన్ ఎన్నిక



అధ్యక్ష కార్యదర్శులుగా విజ్జిగిరి రాజా కిరణ్, కొలిపాక నరసింహ స్వామి

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్ఎన్నిక బుధవారం ఏకీగ్రీవంగా జరిగింది. అసోసియేష అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శులు మాట్లాడుతూ ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబందించిన ముడిసర కుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిఈఆర్ క్లబ్, కమ్యూనిటీ హాల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఏరియా జీఎంను కోరిన ఐఎన్టియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సిఈఆర్ క్లబ్, గౌతమ్ పూర్, రామవరంలోని కమ్యూనిటీ హాల్ లో ఆధునీకరణ పనులను శు భకార్యాలకు అవసరాల నిమిత్తం పూర్తి అయినవి, కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉన్నదని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పేర్కొన్నారు. బుధవారం ఏరియా జీఎం శాలెం రాజును కలిసి సి.ఈ.ఆర్.క్లబ్,కమ్యూనిటీ హాల్ లో మెలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా వాటర్ కొరకు బోరింగ్, పంపు మోటార్స్, రామవరం కమ్యూనిటీ హాల్‌లో ఏసీలు బిగించాలని, పార్కింగ్, బౌండరీ చుట్టూ వాల్ పై మేష్ ఏర్పాటు చేయలని, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయలని కోరారు. అదేవిధంగా దొంగలు వాటర్ ట్యాపులు ఎత్తుకుపోయే అవకాశం ఉందని, ఎంట్రన్స్‌లో రెండవ గేట్ ఏర్పాటు చేయాలని, జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలని, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. డైనింగ్, కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్, ఓపెన్ స్టేజిలో ఓపెన్ షెడ్, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు, స్టేజ్ ముందున్న ఓపెన్ ప్లేస్ లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్ చేయించాలన్నారు. అలాగే గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్‌లో కుకింగ్ స్టేజ్ ఎక్స్టెన్షన్ చేయాలని, కొత్తగూడెం ఏరియాలోని కార్మిక కుటుంబాలు కోరుచున్నారని జీఎంకి తెలిపారు. అలాగే వీ.కే –7 ఓసిపి ప్రాజెక్ట్ అంశాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌తో మాట్లాడడం జరిగింది. స్పందించిన జీఎం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు రజాక్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
గురువారం 6, మార్చి 2025

# ఘనంగా ప్రారంభమైన క్రైస్తవుల ఉపవాస దీక్షలు



**40 రోజుల వరకు కఠినంగా ఉపవాస దీక్షలు**

**విచారణ గురువు ఫాదర్ యాకోబు, పాస్టర్ ఏసుపాదం**

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని, ఆర్సిఎం, సిఎస్ఐ చర్చిలలో బుధవారం బస్వ, శ్రమల, పవిత్ర విభూది గడియలను బుధవారం ఘనంగా ప్రారంభించడం జరిగిందని, పునీతులు పౌల్ పేతురు ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపూడి జయమణి ఏసుపాదంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు క్రైస్తవులకు తపస్సు కాలమని, ఉపవాస దీక్షలు విభూది బుధవారం ప్రారంభమై, ఏప్రిల్ 18 వరకు 40 రోజుల లెంట్ డేస్ ఆచరణ విశిష్టత గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ వరకు, వ్యామోహాలను త్యజించి, హృదయాలను మనసులను దేవునికి అర్పించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా 40 రోజుల కఠిన ఉపవాస దీక్షలు, పుణ్యకార్యాలు, దానధర్మాలు, పాప పరిహారం చేసుకుని, దేవుని నుండి క్షమాపణ పొందుకోవడానికి 40 రోజుల ఉపవాస కాలాన్ని దేవునికి దగ్గరగాను గడపాలని సూచించారు. ఏసుక్రీస్తు చీకటి శక్తులను, మానవ శక్తులను సైతం ప్రార్థన శక్తితో



ఎదురుకొన్నారని, ప్రతి క్రైస్తవుడు తనలో ఉన్న అహంభావాన్ని స్వార్ధాన్ని గర్వాన్ని అసూయ, పగ, ద్వేషం వదిలి సౌమ్యులుగా సేవకులుగా సహాయపరులుగా తోటి మానవులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినట్లు కరుణామయుని క్రీస్తు ప్రభువు బోధనలు సర్వమానవాళికి శిరోధార్యంగా దోహత పడుతుందన్నారు,. లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రతి మానవుడికి రక్షణ కవచంగా నిలిచి, మానవులందరి పాప బారాన్ని శిలువ ద్వారా తన మీద వేసుకొని, గొప్ప రక్షణ కవచంగా నిలిచారన్నారు. గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి, మూడో రోజున సజీవుడిగా లేచిన ఈస్టర్ పర్వదినము రోజున మృత్యుంజయుడు క్రీస్తు ప్రభువు సాతాను, సిలువ, మరణంపై గెలిచి స్వేచ్ఛను ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశులు నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇవాంజెలిస్ట్ మల్లిపెద్ది ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, సెక్రెటరీ కన్నయ్య, ట్రెజరర్ నిట్ట వెంకన్న, జోసెఫ్, చిరంజీవి, కరకపల్లి చంటి సుధాకర్, దాసు, బాబు, సునీత, మమత, పరమ సులోచన, సుగుణ, మంగ, లలిత, జయమ్మ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు.

# టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో కార్పెట్ అందజేస్తా






**పినపాక ,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో మణుగూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పినపాక సెక్టార్‌లో గల తోగూడెం అంగన్వాడి కేంద్రంలో పిల్లలు పడుకోవడానికి చాపలు లేక బాలమృతం సంచులు వేసి పడుకుంటున్నారు. ఈ విషయం తెలిసి టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ సభ్యులు చందన్ ఆ పిల్లల కోసం కార్పెట్ పంపించారు. ఫౌండేషన్ తరపున రూప్లా నాయక్ అంగన్వాడి కేంద్రానికి బుధవారం కార్పెట్ తీసుకుని వచ్చి వారికీ అందజేశారు. పిల్లల బాధని అర్థం చేసుకొని కార్పెట్ పంపించినందుకు టీం సంభవ పౌండేషన్ ఫౌండర్ సద్గురునాథ్‌కి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడీ టీచర్ అనంతలక్ష్మి ఆయా లక్ష్మి గ్రామస్తులు శ్రీశైలం, జాపయ్య, మానస, కాంతమ్మ ,శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొని ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ఈనెల 9న రవన్నజరిగే వర్ధంతి సభను విజయవంతం చేయండి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** పాల్వంచలో టియూసిఐ కార్యాలయంలో మార్చి తొమ్మిదోవ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్ర బోస్(రవన్న) 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ మితవాద, అతి వాదాలకు వ్యతిరేకంగా పోరు నడిపిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభను, రవన్న మెమోరియల్ ట్రస్ట్. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలో కార్మికులు కర్షకులు రైతులు, కూలీలు, యువకులు, విద్యార్థులు, ప్రజా స్వామిక వాదులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడిగా ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శిగా, అనంతరం న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి గా ,దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా పనిచేశాడని వారు తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉండి ఖమ్మం,వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పాటు నాయకత్వం వహించి తీవ్ర కృషి ని కొనసాగించాడని వారు తెలిపారు. ఈ సభలో రవన్న స్మారక ప్రసంగ పాఠాలు ఉంటాయని, ఫాసిజం వర్గ వైరుద్యాలు అను అంశం పై, విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు టి. రమేష్ పట్నాయక్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారని, మను స్మృతి మార్కెట్ సంస్కృతి అంశంపై సీనియర్ పాత్రికేయ సంపాదకులు కే. సతీష్ చందర్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే. రమ అధ్యక్షత వహిస్తారని, రవన్న జీవితము సైదాంతిగా కృషి అనే అంశం పై మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ. రామ చందర్ ప్రసంగిస్తారని, రవన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుర్రం అచ్చయ్య అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనేల రమేష్,టియూసిఐ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేలుపుల రమేష్, పాల్వంచ మండల నాయకులు కుంజా భాస్కర్ అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిఎస్ 5, 6 దశలలో భద్రతపై అవగాహనా ర్యాలీ




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 4 వ తారీకు నుంచి 10వ తారీకు వరకు జరుగుచున్న 54 వ జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా కేటిపిఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర రావు ఆధ్వర్యంలో కర్మాగార సేఫ్టీ విభాగం వారు కర్మాగారంలో బుధవారం సేఫ్టీ ర్యాలీ నిర్వహించి కార్మికులకు భద్రత పై అవగాహన కల్పించటం జరిగినది. ఈ సందర్భంగా ప్రభాకర రావు ప్రసంగిస్తూ భద్రత ప్రాధాన్యతను, అవసరాన్ని వివరించారు. అలాగే కర్మాగారంలోని ప్రతి ఉద్యోగి విధిగా భద్రతా సూత్రలను పాటిస్తూ భద్రతా పరికరాలను ధరించాలని తద్వారా సంస్థ,కర్మాగారం, అలాగే కార్మిక, ఉద్యోగుల కుటుంబాలు సుఖ శాంతులతో మనగలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ కమిటీ చైర్మన్, ఎస్ ఈ. వెంకటేశ్వర్లు, ఎస్ ఈ లు సత్యనారాయణ, కృష్ణ, మోక్షవీర్, డిప్యూటీ.సిసి ఏ రామారావు, సేఫ్టీ డిఈ సమ్మయ్య, ఏడిఈ లు నాగయ్య,శేష సాయి, ఏఈలు మహేష్, నాగరాజు , రజిని, భద్రతా విభాగపు కార్మికులు, ఆర్టిసన్ లు,అలాగే వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు, భద్రతా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సొసైటీలో అప్పు తీసుకొన్న ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ ఉంటుంది



**సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు**

**ఇటీవల మరణించిన రైతులు ఇన్సూరెన్స్ అందజేత**

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** సొసైటిలో అప్పు తీసుకొన్న ప్రతి రైతు కు ఇన్సూరెన్స్ ఉంటుందని సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు పేర్కొన్నారు. మండలపరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో కొత్తగూడెం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు చేతుల మీదుగా సొసైటి లో రుణం తీసుకొని ఇటీవల మరణించిన రైతులకు బుధవారం ఇన్సూరెన్స్ సొమ్మును అందజేశారు. దీనిలో భాగంగా నిమ్మలగూడెం గ్రామానికి చెందిన తుంపురి సక్కయ్య, చిమ్నతండ గ్రామనికి చెందిన భూక్య హర్జ్యలకు ఇద్దరి కుటుంబ సభ్యులుకు ఒక్కొకరికి ఇన్సూరెన్స్ ఆమౌంటు రూ. 50,వేలు చోప్పున అందజేశారు. ఈ సందర్భంగా మండె మాట్లాడుతూ కొత్తగూడెం సొసైటి లో అప్పు తీసుకొన్న ప్రతి రైతు కు ఇన్సూరెన్స్ ఉంటుందని, ఒక వేళ రైతు మరణిస్తే, రైతు కుంటుంబం పై రుణ భారం పడకుండా ఇన్సురెన్స్ పథకం ద్వారూ. రూ. 50వేలు ఇవ్వటం జరుగుతుందని తెలియజేసారు. అలాగే కొత్తగూడెం సంఘం అప్పు తీసుకొన్న ప్రతి రైతు మార్చి 10 తేదీ వరకు వడ్డీ చెల్లించాలని తద్వార కేంద్రప్రభుత్వం ఇచ్చే 3% రాయితీ వర్తిస్తుందని తెలియజేసారు. కావున రుణం తీసుకొన్న ప్రతి రైతు వడ్డీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆడిట్ సినియర్ ఆఫీసర్ కె అధినారాయణ, సొసైటి డైరెక్టర్ బండి అంమృత రావు, రైతులు దోంచారాపు శ్రీనివాస్ రావు, నక్క ముత్యం తదితర రైతులు పాల్గోన్నారు.

# జూలూరుపాడుకు చేరుకున్న గోదావరి నీళ్లు




- రాజీవ్ లింకు కెనాల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు
- గోదారి జలాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి,ఎమ్మెల్యేలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తరలించే గోదావరి నీళ్లు జూలూరుపాడు మండలాన్ని తాకాయి.మండలంలోని నల్లబండ బోడు గ్రామం వద్ద మండల పరిధిలోకి ప్రవేశించాయి.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏన్కూరు రాజీవ్ లింక్ కెనాల్ ను బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గేట్లు ఎత్తి ప్రారంభించారు.రాజీవ్ లింక్ కెనాల్ లోని గోదావరి జలాలకు పట్టు వస్త్రాలు సమర్పించి,కాలువలోని గోదావరి జలాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హారతినిచ్చి నీటిని రాజీవ్ లింకు కెనాల్ కు విడుదల చేశారు.సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణం ప్రారంభమైన దుమ్ము గూడెం వద్ద నుంచి సరిగ్గా 100 కిలోమీటర్ల మైలు రాయి జూలూరుపాడు వద్ద ఏన్కూర్ రాజీవ్ లింకు కెనాల్ ను నిర్మించారు. ఈ లింక్ కెనాలను ఎన్ఎస్పి అనుసంధానం చేశారు.గత సంవత్సరం ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూసగూడెం వద్ద పంపు హౌస్ ద్వారా నీటిని సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలోకి విడుదల చేశారు. 8.6 కిలోమీటర్ల దూరం నిర్మించిన లింకు కెనాల్ కు 85 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.లింక్ కెనాల్ ద్వారా ఎన్ఎస్పి కాలువ నుంచి వైరా రిజర్వాయర్ కు నీటిని తరలించి 17వేల ఎకరాల ఆయకట్టు, సాగర్ కాలువ 87 వేల ఎకరాల ఆయకట్టు, లంక సాగర్ ఏడువేల ఎకరాల ఆయకట్టుకు నీటిని స్థిరీకరించనున్నారు.కాలువ నిర్మాణంలో సుమారు 29.14 ఎకరాల భూమి కోల్పోయిన నిర్వాసితులకు 35 కోట్ల రూపాయలను నష్టపరిహారంగా చెల్లించారు.లింక్ కెనాల్ పరిధిలో రెండు రెగ్యులేటర్లు,7 బ్రిడ్జిలు 7 వాగు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా నీటిని పారించనున్నారు.ఏన్కూర్ రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభించిన అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సుమారు 10 సంవత్సరాల సుదీర్ఘ కాలం అనంతరం సీతారామ ప్రాజెక్టు మొదటి ఫలితాన్ని రైతులకు అందజేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.కాలువ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారిని సన్మానం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని చెరువులకు సీతారామ ద్వారా గోదావరి జలాలను ఇవ్వడం జరుగుతుందన్నారు.జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దన్నారు.నిర్నిత సమయానికి రెండు జిల్లాల రైతుల భూములకు అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.దేవుని దయ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానన్నారు.భగవంతుడు ఇచ్చిన శక్తి, ప్రజల ఆశీర్వాదం వల్ల 43 ఏళ్లు ప్రజా సేవలో తన జన్మ ధన్యమైందన్నారు.త్వరలో జగ్గయ్యపేట నుండి భద్రాచలం వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభమవనున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.తాను ఏ పార్టీలో ఉన్నా జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటానన్నారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ నాడు రైతులకు ఏదైతే మాట ఇచ్చామో దాన్ని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.గోదావరి జలాలను ఇక్కడి రైతులకు అందించాలన్నదే లక్ష్యంగా తాను పనిచేశానని,జిల్లా మంత్రుల సహకారంతో నేటికీ తన కోరిక రైతుల పక్షాన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,జిల్లా మంత్రులకు రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.నేడు ఎన్ఎస్పి కాలువకు రాజీవ్ కెనాల్ ను అనుసంధానం చేయడం సంతోష కరమన్నారు.మంత్రి తుమ్మల అతి తక్కువ సమయంలో రాజీవ్ లింక్ కెనాల్ పై ప్రత్యేక ద్రుష్టి సారించి పూర్తి చేయించారన్నారు.కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు 21లక్షల రూపాయలు నష్ట పరిహారం అందించి వారి కళ్ళల్లో అనందం నింపిన ఘనత మంత్రి తుమ్మల కు దక్కుతుందన్నారు.మొత్తంగా ఈ రోజు రాజీవ్ లింక్ కెనాల్ ను పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందన్నారు.రాజీవ్ లింక్ కెనాల్ కాలువ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలుఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, రాష్ట్ర మార్కఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,భద్రాద్రి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.








